## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:29 | గురువారం అక్టోబర్ 15, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





# తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి

- యువత, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి..
- పెట్టుబడులకు ప్రభుత్వ భరోసా: ముఖ్యమంత్రి

తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దడంతో పాటు, రాష్ట్రాన్ని ఆర్థికంగా మరింత బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సమాఖ్య బిజినెస్ సమ్మిట్–2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, యువతతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు సూచించారు.

### సమాఖ్యలతో కొత్త తరానికి దిశానిర్దేశం

సమాఖ్య అనే పదానికి ఎంతో బలం ఉందని సీఎం అన్నారు. పురాతన కాలంలో వస్తు మార్పిడి పద్ధతి ద్వారా వ్యాపారాలు సాగేవని, ఆధునిక యుగంలోనూ సమాఖ్యల అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార అవకాశాలను తెలుసుకోవడానికి, వాటిని అందిపుచ్చుకోవడానికి సమాఖ్యలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.


మిగతాది 2లో


# సీజేపీకి రాహుల్ గాంధీ మద్దతు.. ధన్యవాదాలు తెలిపిన దీప్కే



జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టిన సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంఘీభావం తెలిపారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని కేంద్రాన్ని విమర్శించారు. "జాతీయ జెండాను ప్రదర్శిస్తూ శాంతియుతంగా నిరసన తెలపడం నేరం కాదు. అలా చేసిన యువకులపై కేసులు పెట్టి జైలుకు పంపడం ఏంటి? రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడం అందరి బాధ్యత. జంతర్‌మంతర్‌ను తిరిగి నిరసన ప్రదేశంగా సాధించుకుంటాం"


మిగతాది 2లో


# గంగానమ్మకు పుష్పయాగం



జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం గ్రామదేవత గంగానమ్మకు దసరా మహోత్సవాల్లో నాలుగో రోజయిన బుధవారం పుష్పయాగం నిర్వహించారు. అమ్మవారు మహాచండి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయం నుంచి గంగానమ్మ ఆలయం వరకు అమ్మవారికి రథోత్సవం జరిగింది. మహిళలు పుష్పాలతో శోభాయాత్రగా రథోత్సవంలో పాల్గొన్నారు. కోలాటం మేళతాళాలతో కన్నుల పండువగా నిర్వహించారు. సుమారు టన్ను పుష్పాలతో అమ్మవారికి పుష్పయాగం నిర్వహించారు.

# సీఎం చంద్రబాబుతో జనసేన నేతలు భేటీ



అమరావతి: స్థానిక ఎన్నికల్లో కూటమిలో సీట్ల సర్దుబాటుపై కీలక చర్చలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జనసేన నేతలు సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ భేటీలో నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, మంత్రి నిమ్మల రామానాయుడు కూడా హాజరయ్యారు. పార్టీల మధ్య సీట్ల పంపకాలపై నేతలు చర్చిస్తున్నారు.

# అధికార పక్షమైనా..

## ప్రతిపక్షమైనా అభివృద్ధిలో వివక్ష లేదు

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయాలకు తావులేదు.. అర్హతే ప్రామాణికం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




2లో


# తెలంగాణలో పుట్టడమే అదృష్టంగా భావించేలా సంక్షేమ పథకాలు

- అచ్చంపేట ప్రాంతానికి నాకు 46 ఏండ్ల అనుబంధం ఉంది
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- మన్ననూర్‌లో రూ.53.78 కోట్లతో 220/30 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14: తెలంగాణ రాష్ట్రంలో పుట్టడమే అదృష్టంగా భావించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పుట్టినప్పటి నుంచి వృద్ధాప్యం వరకు ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.



# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




2లో


డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం బతుకమ్మ ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. సచివాలయ మహిళా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ ఉత్సవాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల




మిగతాది 2లో


# గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ కు తరలిరండి

- 'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగస్వాములు కండి
- 'సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్ -- 2026'లో మంత్రి శ్రీధర్ బాబు





2లో


"తెలంగాణ రైజింగ్ – 2047" విజన్ కు అనుగుణంగా డిసెంబర్ 7 నుంచి 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ 2026'లో పాల్గొనాలని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి... 'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్ -- 2026'కు ఆయన గౌరవ అతిథిగా హాజరయ్యారు.

# సంపాదకీయం

## జ్ఞానేశ్ కుమార్.. రోజురోజుకీ భారం!

హనుమంతుడు తొలుత అశోక వనాన్ని ధ్వంసం చేశాడు. తర్వాత కింకరుల్ని హతమార్చాడు. జంబుమాలీ, మంత్రి కుమారులు, సేనాధిపతులూ కుప్పకూలిపోయారు. రావణుడి కుమారుడు అక్షకుమారుడినీ బండకేసి కొట్టి చంపాడు. చివరకు ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రం ప్రయోగించిన తరువాతే హనుమంతుడి ప్రతాపం తగ్గింది. గత రెండు, మూడు నెలలుగా దేశ రాజధానిలో చోటుచేసుకుంటున్న దృశ్యాలు చూస్తుంటే వాల్మీకి రామాయణంలోని సుందరకాండ ఘట్టాలు గుర్తుకు వస్తున్నాయి.

జులై--ఆగస్టు నెలల్లో ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని కాక్రోచ్ జనతా పార్టీ ఉక్కిరిబిక్కిరి చేసింది. అనేక ఎన్నికల యుద్ధాల్లో ఆరితేరిన ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రిమండలి నుంచి తొలగించడం మోదీకి అనివార్యమయింది. భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ అక్టోబర్ 10న జంతర్ మంతర్ వద్ద మళ్లీ నిరసనకు పూనుకుంటామని సీజేపీ ప్రకటించేసరికి మోదీ సర్కార్ అప్రమత్తమైంది. రెండు రోజుల ముందే సరిహద్దు భద్రతా దళాలు, సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వు పోలీసు బలగాలు, పారామిలటరీ దళాలు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ రంగంలోకి దిగాయి. దాదాపు 50వేల మంది భద్రతా సిబ్బందికి తోడుగా ప్రైవేట్ దళాలు కూడా చేరాయని అంచనా. అడుగడుగునా బారికేడ్లు. పోలీసులు లాఠీలు ఝుళిపించారు. రెండు, మూడు రోజుల పాటు న్యూఢిల్లీలో గాలి కూడా పూర్తిగా స్తంభించినట్లు కనపడింది. సీజేపీ నేతలు అభిజీత్ దీప్కే, సౌరవ్‌దాస్, అశుతోష్ రంకాలను విమానంలోనే అరెస్టు చేసి వేర్వేరు ప్రదేశాలకు తరలించారు. ఢిల్లీలోనే దాదాపు 10వేల మందిని అరెస్టు చేశారు. అనేకమంది ఆన్‌లైన్ వ్యాఖ్యాతలు, కార్యకర్తల్ని కస్టడీలోకి తీసుకున్నారు. అన్ని మెట్రో స్టేషన్లనూ మూసివేశారు. ఢిల్లీకి వచ్చే రైళ్లను రద్దు చేశారు. ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. అయినప్పటికీ కన్నాట్ పస్‌లోనూ, జంతర్ మంతర్ వద్దకు చొచ్చుకువచ్చిన యువతీ యువకులనూ నిర్బంధించారు. మీడియానూ వదలలేదు. బస్సుల నుంచి తప్పించుకుపోకుండా, వాటిలోనే ఇనుప చువ్వలతో లాకప్‌లను నిర్మించారు. దేశ రాజధానిలో యువతరంగం ఉవ్వెత్తున ఎగిస్తే ఏమి జరుగుతుందో అని ప్రభుత్వం భయపడినట్టు ఈ చర్యలతో స్పష్టమయింది.

ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో కూడా సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ కింద బ్యానర్లు కట్టారు. సుప్రీంకోర్టు ముందున్న లాయర్ల చాంబర్లలోకి ప్రవేశించి న్యాయవాదులను కూడా అరెస్టు చేశారు. సుప్రీంకోర్టు నుంచి మండీహౌస్‌కు ఊరేగింపుగా వెళుతున్న న్యాయవాదులను అరెస్టు చేసి, యమునా కాంప్లెక్స్‌కు తరలించారు. సీనియర్ న్యాయవాది దినేశ్ ద్వివేది వారిలో ఒకరు. ఎన్నికల కమిషన్ తరఫున వాదిస్తున్న రాకేశ్ ద్వివేదీకి ఆయన స్వయానా సోదరుడు. 'అసలు సుప్రీంకోర్టులోనూ, సుప్రీంకోర్టు ముందు నిషేధాజ్ఞలు విధించేందుకు మీ అనుమతి తీసుకున్నారా?' అని సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణ్ అడిగిన ప్రశ్నకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఎలాంటి సమాధానమూ ఇవ్వలేదు. తనకూ ఈ నిషేధాజ్ఞల గురించి తెలియదని ప్రభుత్వ ప్రధాన న్యాయవాది సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అన్నారు. న్యాయవాదుల అరెస్టును సుప్రీంకోర్టు, హైకోర్టు బార్ అసోసియేషన్లూ, అడ్వకేట్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ ఖండించాయి. చివరకు భారత ప్రధాన న్యాయమూర్తి జోక్యంతో న్యాయవాదులను విడుదల చేశారు. జమ్మూ--కశ్మీర్‌లో ఇంటర్నెట్, టెలికమ్యూనికేషన్ సదుపాయాలను నిలిపివేయడం రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని అనురాధా బాసిన్ కేసులో జస్టిస్ రమణ బెంచ్ 2020లో ఇచ్చిన తీర్పును పలువురు న్యాయవాదులు ఉటంకించడంతో ఢిల్లీలో నిషేధాజ్ఞలు ఎత్తివేయాలని కేంద్రానికి సీజేఐ సూర్యకాంత్ చెప్పాల్సి వచ్చింది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామాపై ప్రారంభించిన ఉద్యమం వేడి సుప్రీంకోర్టుకు తగిలినట్లే కనపడుతోంది. ఎందుకంటే ఈ విషయంలో సరైన సమయంలో జోక్యం చేసుకోలేని నిస్సహాయతే సుప్రీంకోర్టును ఆత్మరక్షణలో పడేలా చేసింది.

ఈ నేపథ్యంలో అక్టోబర్ 12న ఇండియా కూటమి సుప్రీంకోర్టు వరకు నిరసన ఊరేగింపును నిర్వహించింది. ప్రభుత్వం దాదాపు ప్రేక్షక పాత్ర వహించింది. కాంగ్రెస్ చెబుతున్న ప్రకారం... నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ దాదాపు రెండున్నర లక్షల మంది నాలుగు గంటల పాటు న్యూఢిల్లీలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల కార్యకర్తలే కాకుండా, కాక్రోచ్ పార్టీ పిలుపునకు ప్రతిస్పందించిన విద్యార్థులు, యువజనులు, పౌర సమాజ సభ్యులూ పాల్గొనడంతో కన్నాట్ ప్లేస్ పరిసర ప్రాంతాలు జన సమ్మర్దంతో కిక్కిరిసిపోయాయి. మొట్టమొదటిసారి కాంగ్రెస్ పార్టీ తన బలం యావత్తునూ పూర్తిగా కేంద్రీకరించడంతో వివిధ రాష్ట్రాల నుంచి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు వేల సంఖ్యలో ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీకి రాకపోతే అధిష్ఠానం ఆగ్రహానికి గురికావల్సి వస్తుందన్న భయం మొదటిసారి కాంగ్రెస్ నేతల్లో కనపడింది. సుప్రీంకోర్టుకు ఊరేగింపు ఒక నెపం మాత్రమేనని, మొత్తం పార్టీలో ఉద్యమ స్ఫూర్తిని, వీధి పోరాట తత్వాన్ని రగల్చడమే రాహుల్‌గాంధీ వ్యూహం అన్న విషయం

# తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

కొత్త తరం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సినిమా, రాజకీయ రంగాల్లో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు వివిధ హోదాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవడమే కాకుండా, ఇతరులకు ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ఇలాంటి విజయగాథలను సమాఖ్య నిక్షిప్తం చేసి, భావితరాలకు అందించాలని సూచించారు.

### 2047 లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ విజన్

2047 నాటికి స్వతంత్ర భారతదేశం వందేళ్లు పూర్తి చేసుకోబోతున్న నేపథ్యంలో, వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పనిచేస్తున్నారని సీఎం పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో రాష్ట్రాల సహకారం కీలకమని చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలోనే 2025లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసినట్లు గుర్తుచేశారు. రాష్ట్రాన్ని 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.

### క్యూర్ , ప్యూర్ ,రేర్ తో సమగ్ర అభివృద్ధి

తెలంగాణ అభివృద్ధిని వేగవంతం చేసేందుకు రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించి అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)గా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఐటీ, సేవా రంగాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు ఉన్న ప్రాంతాన్ని ప్యూర్ (పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ)గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇక్కడ తయారీ పరిశ్రమలు, పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్ రంగాలను ప్రోత్సహిస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలను రేర్ (రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ)గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయాధారిత పరిశ్రమలు, గ్రామీణ ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని వివరించారు. ఈ మూడు విభాగాల సమన్వయంతో రాష్ట్రంలోని పట్టణ, పారిశ్రామిక, గ్రామీణ ప్రాంతాల్లో సమతుల్య అభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి పెంచాలి

ప్రస్తుతం దేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో తెలంగాణ వాటా ఐదు శాతంగా ఉందని సీఎం తెలిపారు. ఈ వాటాను పది శాతానికి పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ, ప్రపంచస్థాయి వ్యాపార సంస్థలు, పారిశ్రామికవేత్తలను ఆకర్షించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు వందల ఏళ్ల క్రితమే దేశవిదేశాల నుంచి వచ్చే వ్యాపారవేత్తలకు హైదరాబాద్‌లోని చార్మినార్ ఒక ముఖ్యమైన ల్యాండ్‌మార్క్‌గా నిలిచిందని గుర్తుచేశారు. ప్రస్తుతం వ్యాపార రంగానికి హైటెక్ సిటీ మరో కీలక గుర్తింపుగా మారిందన్నారు. రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానంలో పారిశ్రామికవేత్తలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### సర్వీస్ ప్రొవైడర్ల నుంచి గ్లోబల్ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ఇప్పటివరకు తెలంగాణకు చెందిన అనేక మంది కార్పొరేట్ కంపెనీలకు సేవలందించే దిశగా ఎక్కువగా ఉన్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఇకపై మన ప్రాంతానికి చెందిన పారిశ్రామికవేత్తలు స్వయంగా పెట్టుబడులు పెట్టి, వ్యాపారాలను విస్తరించి, అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. స్థానిక పారిశ్రామికవేత్తలు ప్రపంచ మార్కెట్లలో పోటీపడే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

### మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉన్న దేశాలు ఆర్థికంగా బలోపేతం అయ్యాయని సీఎం పేర్కొన్నారు. అందువల్ల మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం అత్యంత అవసరమని అన్నారు. తెలంగాణలో మహిళలకు రూ.61 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు వెల్లడించారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణలో మహిళలను యజమానులుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగడంతో పాటు వ్యాపార రంగంలోనూ కీలక పాత్ర పోషించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు.

సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ యువతతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ దిశగా ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడే మంచి విధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని, పెట్టుబడిదారులకు పూర్తి భరోసా ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు కలిసి ముందుకు సాగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని పెట్టుబడులు, ఆవిష్కరణలు, పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దడంలో సమాఖ్యలు కీలక భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

# అధికార పక్షమైనా..

## ప్రతిపక్షమైనా అభివృద్ధిలో వివక్ష లేదు

మొదటిపేజీ తరువాయి

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ కుటుంబం ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాలకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పరిమితమైతే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పార్టీల తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సమానంగా చూస్తోందని అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నా.. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నా.. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడంలో ఎలాంటి వివక్షకు తావులేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

బుధవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి రాష్ట్ర పరిశ్రమలు ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ, పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. నగరంలో జీవనోపాధి పొందుతున్న పేదలను దూర ప్రాంతాలకు తరలించి వారి ఉపాధికి ఇబ్బందులు కలిగించే విధానానికి స్వస్తి పలుకుతున్నామని తెలిపారు.

క్యూర్ పరిధిలో మొదటి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, 23 నియోజకవర్గాల్లో పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని వెల్లడించారు. ఇప్పటికే ఆరు చోట్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామని వివరించారు. మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారిని గుర్తించి, అర్హతలను ధ్రువీకరించిన అనంతరం పారదర్శకంగా డ్రా నిర్వహించామని చెప్పారు. ఎంపికైన వారిలో స్థానికంగా నివసించే అర్హులనే నిర్ధారించి ఇళ్లు కేటాయిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. త్వరలో రెండవ విడత ఇందిరమ్మ టవర్స్ కోసం మరోసారి దరఖాస్తులు తీసుకుంటామన్నారు.

ఇందిరమ్మ టవర్స్‌లో ఎంపికైన లబ్ధిదారులకు కేవలం కేటాయింపు పత్రాలు ఇచ్చి సరిపెట్టబోమని, ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులతో ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి అందిస్తామని మంత్రి ప్రకటించారు. ప్రతి అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన భూమిలో వాటాను కూడా రిజిస్ట్రేషన్‌లో పొందుపరుస్తామని తెలిపారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను పూర్తి చేసి, వారి చేతుల మీదుగా తాళాలు అందించాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. తొలి విడతలో అవకాశం దక్కని అర్హులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో కొత్త దరఖాస్తుదారులతో సహా అర్హులందరినీ పరిశీలిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంతో పాటు, ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు. ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించి, సమీప ప్రాంతాల్లోని అర్హులైన పేదలకు నిబంధనల ప్రకారం కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఉన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం సుమారు 440 కోట్ల రూపాయిలు ఖర్చు చేశామని మంత్రి స్పష్టం చేశారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ ఎండీ వి.పి.గౌతమ్, కలెక్టర్ మనూచౌదరి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో లబ్దిదారులు స్నేహ, శివకుమారి, రెహ్మతి తదితరులు మాట్లాడి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని, ప్రభుత్వ పనితీరును ప్రశంసించారు. అనంతరం ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపు జరిగింది.

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఈమేరకు షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించారు. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

'పుర' ఎన్నికలు..

నామినేషన్ల గడువు: అక్టోబరు 18
ఉపసంహరణ గడువు: అక్టోబరు 21
పోలింగ్ తేదీ: అక్టోబరు 28
ఓట్ల లెక్కింపు: అక్టోబరు 30

ఎంపీటీసీ, జడ్పీటీసీ..

నోటిఫికేషన్: అక్టోబరు 19
నామినేషన్ల గడువు: అక్టోబరు 23
ఉపసంహరణ గడువు: అక్టోబరు 27
ఎన్నికల తేదీ: నవంబరు 3
ఓట్ల లెక్కింపు: నవంబరు 5

మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు..

గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 26న మొదటి విడత, 29న రెండో విడత, డిసెంబర్ 2న మూడో విడత జరగనున్నాయి. ఎన్నికలు జరిగిన రోజునే ఓట్ల లెక్కింపు ఉంటుంది.

తొలి విడత..

నోటిఫికేషన్: నవంబరు 13
నామినేషన్ల గడువు: నవంబరు 17
ఉపసంహరణ గడువు: నవంబరు 21
పోలింగ్ తేదీ: నవంబరు 26

రెండో విడత..

నోటిఫికేషన్: నవంబరు 16
నామినేషన్ల గడువు: నవంబరు 20
ఉపసంహరణ గడువు: నవంబరు 24
పోలింగ్ తేదీ: నవంబరు 29

మూడో విడత..

నోటిఫికేషన్: నవంబరు 19
నామినేషన్ల గడువు: నవంబరు 23
ఉపసంహరణ గడువు: నవంబరు 27
పోలింగ్ తేదీ: డిసెంబరు 2

# గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ కు తరలిరండి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, నూతన పరిశ్రమలకు ప్రోత్సాహం, వ్యాపారాలకు అనుకూల వాతావరణం కల్పించడంపై దృష్టి సారించామన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో తెలంగాణ మరింత కీలక పాత్ర పోషించేలా పరిశ్రమలు, నూతన సాంకేతికతలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఐటీ, సాంకేతిక రంగాలను మరింత అభివృద్ధి చేయడంతో పాటు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ తయారీ రంగం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటును ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్‌తో పాటు ఏఐ, ఏరోస్పేస్, రక్షణ రంగం, అధునాతన తయారీ లాంటి రంగాలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలను విస్తరించేందుకు తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ ను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు.

# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మొదటిపేజీ తరువాయి

సచివాలయ మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి నేతృత్వంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలకు హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ, దేశంలో మరెక్కడా లేని విధంగా పూలను పూజించే గొప్ప సాంప్రదాయం మన తెలంగాణలో ఉందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో అత్యంత కీలక పాత్ర వహించే సచివాలయ ఉద్యోగులు ఈ బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు అనంతరం సచివాలయ మహిళా ఉద్యోగులు అధికారులు తమ కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# సీజేపీకి రాహుల్ గాంధీ మద్దతు..

మొదటిపేజీ తరువాయి

అని రాహుల్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

రాహుల్ గాంధీ పోస్ట్‌పై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందిస్తూ కాంగ్రెస్ నేతకు ధన్యవాదాలు తెలిపారు. జంతర్ మంతర్‌ను ధర్నా వేదికగా డీనోటిఫై చేస్తూ దిల్లీ పోలీసులు (ఙవశ్రీష్ట్రఱ జూశీశ్రీఱషవ) ఇటీవల ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సీజేపీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ క్రమంలోనే సీజేపీ ముఖ్య నేతలు జంతర్ మంతర్ వద్దకు చేరుకుని నిరసనలకు యత్నించారు. దీంతో నిబంధనలు ఉల్లంఘించినందుకు గానూ పోలీసులు వారిని అరెస్టు చేసి జైలుకు తరలించారు.

## జనసేనలో చేరిన వంగవీటి రాధాకృష్ణ



మంగళగిరి: మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీ(ఝఋంవఋ ౡఋతీఎ)లో చేరారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్(ౡఋఋఅ ఋశ్రీఋఅ) ఆయనకు కండువా కప్పి తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బుధవారం సాయంత్రం పార్టీలో చేరేందుకు వంగవీటి రాధా జనసేన కేంద్ర కార్యాలయానికి రాగా.. పవన్ ఆయన్ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని స్వాగతం పలికారు. అనంతరం ఆయన తన అనుచరులను పవన్‌కు పరిచయం చేశారు. ప్రతి ఒక్కరినీ పలకరించిన పవన్.. వారితో ఫోటోలు దిగారు. జనసేన పార్టీ సిద్ధాంతాల కోసం కలసికట్టుగా పని చేద్దామని, ప్రజాసేవలో సమష్టిగా ముందుకెళ్దామని ఈ సందర్భంగా పవన్ దిశానిర్దేశం చేశారు.

# 2029లో కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యం!

- హుజూర్‌నగర్‌లో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కార్యాచరణ.. ఉత్తమ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు





శుభోదయ డైనమిక్ న్యూస్ -- హుజూర్‌నగర్: 2029లో కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పనిచేస్తుందని హుజూర్‌నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ గౌడ్ తెలిపారు. నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నూతన కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కుక్కడపు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏర్పాటు చేశారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అవసరమైన కార్యాచరణపై చర్చించారు.

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు, అభివృద్ధి ప్రదాతగా పేర్కొంటున్న కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని మరోసారి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్ణయించినట్లు తెలిపారు.

అదేవిధంగా రాబోయే నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేసి యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు.

యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు గరిడేపల్లి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి సతీష్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల వినయ్ కోటేష్ గోపి జగన్ వినోద్ మోహన్ రంగా రాజీవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు పేర్కొన్నారు.

## సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి చింతగూడ వాగు వద్ద ముందస్తు ఏర్పాట్లు

- బ్లేడ్ ట్రాక్టర్‌తో గడ్డి, పిచ్చి మొక్కల తొలగింపు
- 3వ వార్డు కౌన్సిలర్ అలియా, ముబీన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శుభ్రత పనులు



**జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14,2026:**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో అత్యంత ముఖ్యమైన సద్దుల బతుకమ్మ నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకుని కాగజ్ నగర్ పట్టణంలోని చింతగూడ వాగు వద్ద ముందస్తు శుభ్రత పనులు ప్రారంభించారు. నిమజ్జనానికి వచ్చే మహిళలు, ఆడపడుచులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాగు పరిసరాల్లో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో తొలగిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి , చైర్‌పర్సన్ షాహిన్ సుల్తానా ఆదేశాల మేరకు 3వ వార్డు కౌన్సిలర్ అలియా,ముబీన్ ఆధ్వర్యంలో ఈ పనులు కొనసాగుతున్నాయి.

### భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

ఈ సందర్భంగా కౌన్సిలర్ అలియా, ముబీన్ మాట్లాడుతూ,సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని చింతగూడ వాగు వద్దకు పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు బతుకమ్మలను తీసుకువచ్చి నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వాగు పరిసరాల్లో గడ్డి, పిచ్చి మొక్కలు పెరగడంతో నిమజ్జనానికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా వాటిని తొలగించే పనులు చేపట్టినట్లు వివరించారు.

ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ కమిషనర్ , చైర్‌పర్సన్ ఆదేశాలను అనుసరించి శుభ్రత పనులు చేపడుతున్నామని తెలిపారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నిమజ్జన ప్రాంతాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

### పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని కౌన్సిలర్ అలియా, ముబీన్ పేర్కొన్నారు. ప్రకృతిని పూజిస్తూ, పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పండుగ సమయంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిమజ్జన ప్రాంతాల్లో చెత్తాచెదారం వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తున్నామని, పండుగల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్ మార్గదర్శకత్వంలో చింతగూడ వాగు వద్ద చేపట్టిన ముందస్తు శుభ్రత పనులతో సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజల సహకారంతో పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కౌన్సిలర్ ఆలియా ,ముబీన్ తెలిపారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- పనికి తగిన వేతనం..
- ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గుర్తింపు కల్పించాలి
- బతుకమ్మ ఆడుతూ కలెక్టరేట్ ఎదుట మహిళా ఉద్యోగుల వినూత్న నిరసన



**(జన సముద్రం న్యూస్)జగిత్యాల జిల్లా:**
తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, పనికి తగిన వేతనాలు చెల్లించాలని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గుర్తింపు కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఉద్యోగులు నిరసన బాట పట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు.బతుకమ్మ పండుగ వేళ పూలతో బతుకమ్మలను పేర్చి, కలెక్టరేట్ ఎదుట బతుకమ్మ ఆడుతూ తమ నిరసనను వినూత్నంగా వ్యక్తం చేశారు. పండుగ సంబరాల మధ్య తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ విధంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఏళ్ల తరబడి ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి

ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తూ, ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న తమ ఉద్యోగాలను ఇప్పటికైనా క్రమబద్ధీకరించాలని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు డిమాండ్ చేశారు. చాలాకాలంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తమ సేవలను గుర్తించి, ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పిస్తున్న విధంగానే తమకు కూడా తగిన గుర్తింపు, వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

### అదనపు పనికి తగిన పారితోషికం చెల్లించాలి

విధి నిర్వహణలో భాగంగా నిర్ణీత సమయానికి మించి అదనపు గంటలు పనిచేస్తున్నప్పటికీ, అందుకు తగిన గుర్తింపు, పారితోషికం లభించడం లేదని ఉద్యోగులు వాపోయారు. అదనపు పనికి తగిన పారితోషికం చెల్లించడంతో పాటు, తమకు రావాల్సిన ప్రయాణ భత్యం (టీఏ), కరవు భత్యం (డీఏ)లను కూడా ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

### డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం

తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా, నిరసన దీక్ష చేపట్టిన ఉద్యోగులు.. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలకంగా పనిచేస్తున్న తమ సేవలను ప్రభుత్వం గుర్తించాలని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గౌరవం, వేతనాలు కల్పించాలని స్పష్టం చేశారు.

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా ఉద్యోగులు బతుకమ్మలు ఆడుతూ చేపట్టిన ఈ వినూత్న నిరసన కలెక్టరేట్ పరిసరాల్లో ప్రత్యేకంగా నిలిచింది. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పండుగను కూడా నిరసన వేదికగా మలుచుకున్న ఉద్యోగులు, డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, ఉద్యోగాల క్రమబద్ధీకరణతో పాటు తగిన వేతనాలు, భత్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు.

## వెల్దండ మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఘన స్వాగతం పలికిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.



**వెల్దండ,అక్టోబర్,15(జనసముద్రం న్యూస్)**
వెల్దండ మండల పరిధిలోని పీవీఆర్ హోటల్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి లు హైదరాబాద్ నుంచి కొల్లాపూర్ అభివృద్ధి పనుల నిమిత్తం వెళ్తుండగా, వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యేలకు గ్రామ అభివృద్ధి పనులు, సమస్యలను సర్పంచ్ వివరించారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సానుకూలంగా స్పందించి, తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ముస్లిం నాయకులు ఎండీ రషీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునోజు పురుషోత్తం, కృష్ణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ దేవాలయంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్**
ఆమనగల్లు పట్టణంలోని శివ భక్త మార్కండేయ దేవాలయంలో రాజరాజేశ్వరి దేవి శరన్నవరాత్రులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆలయ పూజారి విజ్ఞే శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నాలుగవ రోజు అమ్మవారి అవతారం మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. మహా చండీ దేవి ఉత్సవమూర్తికి గుజ్జరి ప్రవీణ్ దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ వారిచే భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. దేవాయ ప్రాంగణం మహిళలు, చిన్నారులు, భక్తులతో కోలాహలంగా పండుగ వాతావరణాన్ని తలపిస్తుంది. ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ దేవస్థాన కమిటీ, పద్మశాలి యువజన సంఘం, పద్మశాలి మహిళా సంఘం, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14**
బోయిన్పల్లి మండలం మల్లాపురం గ్రామంలో 11 తారీఖు నాడు రాత్రి మాదిగ యువకుల పైన మరియు మాదిగ ఇండ్ల పైన దాడి చేసిన కొంతమంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు బీసీ వర్గానికి చెందినవారు ఇష్టమొచ్చినట్టు కులం పేరుతో దూషిస్తూ కర్రలతో దాడి చేసినారు వాళ్లను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది

వాళ్లను అదే రోజు రాత్రి దాడి జరిగినప్పుడు పోలీస్ అధికారులు స్పందించారు కానీ వెంటనే అదుపులోకి తీసుకుంటే బాగుండేది కానీ అక్కడ పోలీస్ అధికారుల ముందే ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ వీరంగం సృష్టించడం జరిగింది కావున నిందితులు

నడిగొట్టి కౌశిక్ కులం చాకలి దుర్మొట్ల సాయినాథ్ రెడ్డి కులం రెడ్డి దుర్మొట్ల నాగేందర్ రెడ్డి కులం రెడ్డి ఆకుల రాము మున్నూరు కాపు. దుర్మొట్ల భూమి రెడ్డి కులం రెడ్డి వీళ్లను చట్టపరంగా ఏ సెక్షన్ లో అయితే ఉన్నాయో వాటి ప్రకారం అరెస్టు చేసి వెంటనే జైలుకు పంపాలని డిమాండ్ చేస్తున్నాం

అదేవిధంగా వేములవాడ అర్బన్ తిప్పాపూర్ గ్రామానికి చెందిన సుంకపాక రాజయ్య మాదిగ కులం చెందిన కూలి తేదీ 6 అక్టోబర్ 2026 రోజున మనకోసం మానుక శ్రీనివాస్ యాదవ్ తన సొంత వ్యవసాయ భూమిలో పత్తి చేను లో డోరా కొట్టడానికి కూలికి తీసుకొని పోయినాడు ఉదయము 11 30 నిమిషాలకు అదే పత్తి చేనులో పడి ఉన్నాడని

రాజయ్య కుమారునికి

ప్రశాంత్ కు ఫోన్ చేయడం జరిగింది శ్రీనివాస్ రైతు వెంటనే రాజయ్య కుటుంబ సభ్యులు వచ్చి చూడదు చూడగా అనుమాన స్థితిలో మృతి చెంది ఉన్నాడు వెంటనే గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ కి తీసుకు పోవడం జరిగింది అక్కడ డాక్టర్లు చూసి చనిపోయినాడు అని చెప్పినారు మృతుని శరీరంపై కాలిన గాయాలు ఉన్నందున కరెంట్ షాక్ తో చనిపోయినట్టుగా అనుమానం ఉన్నది కాబట్టి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది

పోస్టుమార్టం నిర్వహించడం కూడా జరిగింది కావున చనిపోయిన రాజయ్య అనుమానాస్పదంగా మృతి చెందిన వాడు కాబట్టి పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి రాజయ్య కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నాం . డిమాండ్ చేస్తున్నాం

ఈ రెండు సంఘటనల మీద క్లుప్తంగా పారదర్శకంగా పోలీస్ అధికారులు విచారణ చేయాలని కోరుతున్నాం

ఈ కార్యక్రమంలో

ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవు నూరి ప్రభాకర్ మాదిగ
ఖానాపురం లక్ష్మణ్ మాదిగ
ఆవునూరు లచ్చన్న మాదిగ
వికలాంగుల హక్కుల నాయకురాలు సడమల శోభ రాణి మాదిగ
మహిళా సంఘం అధ్యక్షురాలు పంగ శిరీష మాదిగ
నియోజవర్గం నాయకులు సామల్ల ప్రతాప్ మాదిగ
ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు మునిగే ఎల్లం మాదిగ
వేములవాడ అధ్యక్షులు ఎడపల్లి శేఖర్ మాదిగ
వీర్నపల్లి మండల అధ్యక్షులు కంచర్ల సురేష్ మాదిగ
తదితరులు పాల్గొన్నారు

## దసరా నవరాత్రుల సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 15**
కూకట్ పల్లి అల్లాపూర్ దసరా నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని అల్లాపూర్‌లోని శివాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, లక్ష్మణ్ గౌడ్ పర్యవేక్షణలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, దసరా నవరాత్రులు భక్తి, ఐక్యత, సోదరభావానికి ప్రతీకలని పేర్కొన్నారు. ఇలాంటి పవిత్రమైన పర్వదినాల్లో అన్నదానం చేయడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మానవత్వానికి నిదర్శనమని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి పేదలకు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.



శివాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ గౌడ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వాజిద్ పాషా, మస్తాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్యం, తిరుపతి, నరసింహ యాదవ్, అబ్దుల్లా, జమీర్, వాసు, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దిశానిర్దేశం

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 15**



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానంగా ఎస్ ఐ ఆర్.ప్రక్రియతో పాటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై నాయకులకు పలు సూచనలు చేశారు.

ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకునేలా నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఓటు అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

నాయకులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ఓటరు నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలోనూ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదులోనూ అర్హులైన వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు.

ప్రజలకు ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే వాటి పరిష్కారం కోసం తన కార్యాలయాన్ని సంప్రదించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# శ్రీ భద్రకాళీ అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం

- శరన్నవరాత్రుల నాలుగో రోజు వైభవంగా పూజలు
- భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**హనుమకొండ అక్టోబర్ 14 (జనసముద్రం)**

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి.బుధవారం తెల్లవారుజామున నిత్యాహ్నిక కార్యక్రమాల అనంతరం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి రూపంలో అలంకరించి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు.అమ్మవారిని మహాలక్ష్మిగా దర్శించుకున్న భక్తులకు అఖండ ఐశ్వర్యం, సకల శుభాలు కలుగుతాయని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు వివరించారు.నవదుర్గా కల్పోక్త నవరాత్ర పూజా విధానాన్ని అనుసరించి అమ్మవారికి కూష్మాండీ, గిరిజా క్రమాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రూపాల్లో అమ్మవారిని ఆరాధించడం వల్ల భక్తులకు అసురీ శక్తుల నుంచి రక్షణ, సకల సౌభాగ్యాలు కలుగుతాయని పేర్కొన్నారు.ఉదయం సూర్యప్రభ వాహనంపై సావిత్రి మాతగా, సాయంత్రం హంస వాహనంపై బ్రాహ్మీమాతగా అమ్మవారిని అలంకరించి ఊరేగించారు. సూర్యప్రభ వాహనంపై సావిత్రి



మాతను దర్శించుకోవడం వల్ల ధర్మంపై విశ్వాసం పెరిగి విజయాలు సిద్ధిస్తాయని, హంస వాహనంపై బ్రాహ్మీమాతను దర్శించుకోవడం వల్ల మేధాశక్తి, మంచి చెడులను గుర్తించే విచక్షణ కలుగుతాయని ప్రధానార్చకులు తెలిపారు.ఉత్సవాల్లో గంద్ర భూపాల్ రెడ్డి రూపా, గంద్ర అభిలాష్ రెడ్డి దివ్య, గంద్ర సాయికృష్ణారెడ్డి భావనాంజలి, అనసూరి శ్రీనివాస్ బాలజనని, అట్టం శంతన్ పటేల్ శ్రీగంధ, ముప్పిడి సుధీర్ రెడ్డి అర్పిత దంపతులు తదితరులు ఉభయదాతలుగా వ్యవహరించారు. పూజల



అనంతరం దాతలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత పర్యవేక్షించారు. శ్రీ భద్రకాళీ సేవా సమితి కన్వీనర్ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం, రాత్రి భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఆలయాన్ని సందర్శించిన తొగుట పీఠాధిపతులు

తొగుట పీఠాధిపతులు శ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారు బుధవారం శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు.ఆలయ ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభంతో స్వామివారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మహామండపంలో భక్తులను ఉద్దేశించి స్వామివారు అనుగ్రహ భాషణం చేశారు.దేవాలయంలో నూతనంగా తయారు చేస్తున్న రథాన్ని కూడా పరిశీలించారు.భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

# నీటి పొదుపునకు గ్రామ సర్పంచులు ప్రత్యేక చొరవ చూపాలి

- వృథాను అరికడదాం భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పిద్దాం
- ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ముప్పు ముందస్తు చర్యలు అవసరం

**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । అక్టోబర్ 14**

నాంపల్లి మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు నీటి సంరక్షణకు ప్రత్యేక చొరవ చూపాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.నీరు జీవనాధారమని మనిషి మనుగడతో పాటు వ్యవసాయం పర్యావరణ పరిరక్షణకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. పెరుగుతున్న నీటి వినియోగం భూగర్భ జలాల తగ్గుదల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటి పొదుపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామస్థాయిలోనే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సర్పంచులకు విజ్ఞప్తి చేశారు.

గ్రామ సర్పంచులు చేపట్టాల్సిన ముఖ్యమైన చర్యలు

1. తాగునీటి వృథాను అరికట్టాలి గ్రామాల్లో ప్రభుత్వ కుళాయిలు పైపులైన్ల ద్వారా నీరు వృథా కాకుండా చూడాలి.లీకేజీలను గుర్తించిన వెంటనే మరమ్మతులు చేయించాలి.
2. ప్రజలకు అవగాహన కల్పించాలి



గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి వీధిలో నీటి ప్రాముఖ్యతను వివరిస్తూ అవసరమైనంత నీటినే వినియోగించేలా ప్రజలను ప్రోత్సహించాలి.
3. వర్షపు నీటిని సంరక్షించాలి ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ఇతర అనువైన ప్రదేశాల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలి.
4. చెరువులు కుంటలను పరిరక్షించాలి గ్రామాల్లోని చెరువులు కుంటలు బావులు ఇతర నీటి వనరులను కాపాడాలి వాటిలో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి.
5. నీటి సరఫరాను పర్యవేక్షించాలి గ్రామాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలి నీటి ట్యాంకులు నిండిన తర్వాత నీరు పొంగి వృథా కాకుండా తగిన చర్యలు చేపట్టాలి.
6. భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలి ఇళ్లలో ప్రభుత్వ భవనాల్లో సాధ్యమైన చోట ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రోత్సహించాలి.
7. గ్రామసభల్లో నీటి సమస్యలపై చర్చించాలి నీటి కొరత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రణాళికలు రూపొందించాలి.
8. మొక్కలను నాటి సంరక్షించాలి గ్రామాల్లో మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలి.మొక్కలకు అవసరమైనంత నీటిని మాత్రమే వినియోగిస్తూ నీటి వృథాను తగ్గించాలి.

సర్పంచులకు కత్తి రవీందర్ రెడ్డి ముఖ్య గమనిక

మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు నీటి సంరక్షణను ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని కత్తి రవీందర్ రెడ్డి కోరారు. గ్రామాల్లో నీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రతి ఇంట్లో నీటి పొదుపు అలవాటుగా మారేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తాగునీటి వనరుల లభ్యతను అంచనా వేసి వేసవిలో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతంలో మార్పులు రావచ్చనే అంచనాల నేపథ్యంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని పేర్కొన్నారు. అయితే నీటి కొరత తీవ్రత వర్షపాతం స్థానిక జలవనరులు భూగర్భ జలాల పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్థులు సమన్వయంతో పనిచేసి నీటి వనరులను కాపాడుకోవాలని సూచించారు.నీటి సంరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత కూడా.నేటి నీటి పొదుపే రేపటి తరాలకు నీటి భద్రతకు పునాది

# 2029లో కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యం

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అల్వాల రవి.**

హుజూర్‌నగర్‌లో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కార్యాచరణ.. ఉత్తమ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు

శుభోదయ డైనమిక్ న్యూస్ -- హుజూర్‌నగర్:

2029లో కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పనిచేస్తుందని హుజూర్‌నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ గౌడ్ తెలిపారు. నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నూతన కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కుక్కడపు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో



మండల కమిటీని ఏర్పాటు చేశారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అవసరమైన కార్యాచరణపై చర్చించారు.

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు, అభివృద్ధి ప్రదాతగా పేర్కొంటున్న కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని మరోసారి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్ణయించినట్లు తెలిపారు.

అదేవిధంగా రాబోయే నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేసి యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు.

యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు గరిడేపల్లి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి సతీష్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల వినయ్ కోటేష్ గోపి జగన్ వినోద్ మోహన్ రంగా రాజీవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు పేర్కొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం.

**జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 14.**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పట్టణ అభివృద్ధిలో భాగంగా జూనియర్ కళాశాల నుంచి రైల్వే గేట్ వరకు రూ.1 కోటి 75 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మణుగూరు పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత



ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం వల్ల రాత్రి వేళల్లో వెలుతురు పెరిగి, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రహదారులు, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.మణుగూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్‌లో సుఖప్రసవం పండంటి బిడ్డకు జన్మనిచ్చిన భూమిక...

సమయస్ఫూర్తితో వ్యవహరించిన ఇఎంటి మిడతపల్లి సరిత,పైలట్ ఎస్.కె.జానీభాష

**దామరచర్ల మండలం.అక్టోబర్ 14.(జనసముద్రం న్యూస్):**

అత్యవసర సమయంలో ఆపద్బాంధవిగా నిలిచే 108 అంబులెన్స్‌లో భూమిక అనే గర్భిణికి ప్రసవం జరిగింది,దామరచర్ల మండల పరిధిలోని రాజగట్టు గ్రామానికి చెందిన భూమిక,భర్త మల్లికార్జున ప్రసవ సమయం సమీపించడంతో 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకున్నారు,గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రసవం జరిగే పరిస్థితి ఏర్పడింది,దీంతో అప్రమత్తమైన 108 అంబులెన్స్ ఇఎంటి మిడతపల్లి సరిత,పైలట్ ఎస్.కె.జానీభాష సమయస్ఫూర్తితో వ్యవహరించి గర్భిణికి అవసరమైన సహాయం అందించారు,108 సిబ్బంది చొరవతో ప్రసవం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు,అనంతరం తల్లీబిడ్డను తదుపరి వైద్య సేవల



కోసం ఆసుపత్రికి తరలించారు,అత్యవసర సమయంలో వెంటనే స్పందించి గర్భిణికి సహాయం అందించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఇఎంటి మిడతపల్లి సరిత,పైలట్ ఎస్.కె.జానీభాష సేవలను పలువురు అభినందించారు,గ్రామీణ ప్రాంతాల్లో 108 అంబులెన్స్ సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.

# అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం

**వెల్దండ,అక్టోబర్,15(జనసముద్రం న్యూస్)**

మండల కేంద్రంలోని బుధ

వార్ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.మండల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజలు,ఘనంగా నిర్వహించున్నారు అమ్మవారు నాలుగు వ రోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారు పూజలో బిక్కుమాండ్ల శ్రీనివాస్ తేజస్విని బొగ్గరపు లక్ష్మి నారాయణ సుప్రియ దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు

ఈ .కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమనగల్ మున్సిపల్ కార్పొరేటర్ రాము పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా.ఉత్సవ కమిటీ ముఖ్య



అతిథులను శాలువా లతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ లను ప్రసాదలను అందజేశారు .ఈ కార్యక్ర మంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కృష్ణ సంతోష్ ఉప్పు ఆంజనేయులు వజ్ర లింగం రాఘవేందర్ పాండు తిరుపతయ్య నాగరాజు సంతోష్ శేఖర్ ఉప్పు శ్రీనివాస్ నవీన్ శ్రీకాంత్ మహిళలు భక్తులు సువర్ణ సంధ్య లక్ష్మి తిరుపతమ్మ పుష్పావతమ్మ అనిత పుల్లమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పంజ సంపత్ కుమార్ ఎన్నిక పట్ల హర్షం

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆక్టోబర్ 14 :**

తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పంజ సంపత్ కుమార్ ఎన్నికపట్ల సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు,

ఈమేరకు పంజ సంపత్ కుమార్ కు బుధవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు,

ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు బండారి బాల్రెడ్డి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్ని మండలాల్లో వర్కింగ్ జర్నలిస్టందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇప్పించాలని అందుకోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సంపత్ కుమార్ పంజ కృషి చేయాలని ఆయన కోరారు

అదేవిధంగా ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు ఎల్లారెడ్డి పేట వర్కింగ్





జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో నైన రగుడు వెంకటాపూర్ బైపాస్ రోడ్ లో అయినా ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు,

ఎల్లారెడ్డిపేట వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సంఘం తరపున కృషి చేస్తానని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సంపత్ పేర్కొన్నారు,

ఈ సన్మాన కార్యక్రమంలో జర్నలిస్టులు పెంటం శ్రీనివాస్, ఒగ్గు బాలరాజు యాదవ్, ఒగ్గు మహేష్ యాదవ్, పోతుల గాంధీ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కస్తూరి ప్రవీణ్ రెడ్డి గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు

# సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సిరిసిల్లా, వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జీలు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని హైదరాబాదులో వారి నివాస గృహం లో సిరిసిల్లా, వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు,





సిరిసిల్లా, వేములవాడ నియోజకవర్గాల అభివృద్ధి కోసం 350 కోట్ల మంజూరి చేసి బారి బహిరంగ సభ ద్వారా ప్రజల సమక్షంలో పౌండషన్ వేసినందుకు కేకే మహేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి పార్టీ కండువా కప్పి కృతజ్ఞతలు తెలియచేశారు

# ఉపముఖ్యమంత్రిని కలిసిన గుర్రం కేశవులు

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలో 220 కెవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క బుధవారం ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, నాగర్ కర్నూల్ పార్లమెంటు ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి లు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలని అందించి శాలువాలతో సత్కరించి ముందస్తు గా దసరా శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు మండలాలకు ప్రధాన కూడలి అయిన ఆమనగల్లు మండల కేంద్రంలో సబ్ ట్రెజరీ, ఎస్ టి ఓ, ఇతర డివిజన్ కార్యాలయాలు మంజూరు చేయాలని వినతిని అందించినట్లు గుర్రం కేశవులు తెలిపారు



# చారిత్రక రుద్రేశ్వరాలయంలో మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన రుద్రేశ్వరి దేవి

- ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో పూజలు
- పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ, అక్టోబర్ 14(జనసముద్రం)**

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ రుద్రేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం అమ్మవారిని మహాలక్ష్మి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన లక్ష పుష్పార్చనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.గత 50 సంవత్సరాలుగా ఆలయంలో కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నవవర్ణ అర్చనలు, చతుష్షష్టి ఉపచార పూజలు, దుర్గాసూక్త సహస్రావర్తన పారాయణం, దశమహావిద్య మహాపూజలు నిర్వహించారు. మధ్యాహ్నం గణపతి, రుద్ర, చండీ, లక్ష్మీ, దుర్గాహవనాలతో పాటు వేద పారాయణం, ఇతర హోమ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కూష్మాండ దుర్గార్చన చేసి హంస వాహనంపై అమ్మవారి వాహన సేవ నిర్వహించారు. భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేశారు.సాయంత్రం 5.30 గంటలకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది సహకారంతో, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త



కోన శ్రీకర్ అందించిన పూలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా గుడిమల్కాపూర్ మార్కెట్ నుంచి తీసుకొచ్చిన లిల్లీలు, చామంతులు, తెల్ల చామంతులు, పసుపు చామంతులు, గులాబీలు, ఎర్ర గులాబీలు, మందారాలు, గన్నేరు సహా 21 రకాల ప్రకృతి సహజమైన పూలతో అమ్మవారిని అర్చించారు.లక్ష్మీ నామాలతో పాటు లలితా సహస్రనామాలు, మూలమంత్రాలను పఠిస్తూ వేదోక్తంగా పుష్పార్చన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, భద్రకాళి దేవస్థానం నూతన పాలకమండలి సభ్యులు మాడిశెట్టి సతీష్, పల్లం రమేష్, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, మహిళలు స్వరూప, సంధ్యారాణి తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ప్రకృతితో ముడిపడిన దైవారాధన

ప్రకృతితో ప్రత్యక్ష సంబంధం కలిగి జీవించిన ఆదిమానవుడికి పర్వతాలు, అడవులు, నదులు, సముద్రాలు జీవనాధారాలుగా నిలిచాయని, ప్రకృతి శక్తులను ఆరాధించడం కాలక్రమంలో



దైవారాధనగా పరిణామం చెందిందని ఆధ్యాత్మికవేత్తలు పేర్కొంటారు. ఆపదలు, దుర్గతుల నుంచి రక్షించి గమ్యానికి చేర్చే శక్తిగా దుర్గాదేవిని భావిస్తారు.అమ్మవారి రూపాలు అనేకమైనా, శక్తి ఒక్కటేననే ఆధ్యాత్మిక భావనను లక్ష పుష్పార్చన చాటిచెప్పింది.సాయంత్రం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఎం.పరమేశ్వర్ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించి భక్తులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ అవధాని, దత్తకుమార్ శర్మ, భరత్ శర్మ, ప్రణవ్, ఆలయ కార్యనిర్వహణ అధికారి డి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి చింతగూడ వాగు వద్ద ముందస్తు ఏర్పాట్లు

- బ్లేడ్ ట్రాక్టర్‌తో గడ్డి, పిచ్చి మొక్కల తొలగింపు
- 3వ వార్డు కౌన్సిలర్ అలియా, ముబీన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శుభ్రత పనులు

**జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14,2026:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో అత్యంత ముఖ్యమైన సద్దుల బతుకమ్మ నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకుని కాగజ్ నగర్ పట్టణంలోని చింతగూడ వాగు వద్ద ముందస్తు శుభ్రత పనులు ప్రారంభించారు. నిమజ్జనానికి వచ్చే మహిళలు, ఆడపడుచులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాగు పరిసరాల్లో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో తొలగిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి , చైర్‌పర్సన్ షాహిన్ సుల్తానా ఆదేశాల మేరకు 3వ వార్డు కౌన్సిలర్ అలియా,ముబీన్ ఆధ్వర్యంలో ఈ పనులు కొనసాగుతున్నాయి.

**భక్తులకు ఇబ్బందులు**



**కలగకుండా చర్యలు**

ఈ సందర్భంగా కౌన్సిలర్ అలియా, ముబీన్ మాట్లాడుతూ,సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని చింతగూడ వాగు వద్దకు పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు బతుకమ్మలను తీసుకువచ్చి నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వాగు పరిసరాల్లో గడ్డి, పిచ్చి మొక్కలు పెరగడంతో నిమజ్జనానికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా వాటిని తొలగించే పనులు చేపట్టినట్లు వివరించారు.

ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ కమిషనర్ , చైర్‌పర్సన్ ఆదేశాలను అనుసరించి శుభ్రత పనులు చేపడుతున్నామని తెలిపారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నిమజ్జన ప్రాంతాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

**పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని కౌన్సిలర్ అలియా, ముబీన్ పేర్కొన్నారు. ప్రకృతిని పూజిస్తూ, పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పండుగ సమయంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిమజ్జన ప్రాంతాల్లో చెత్తాచెదారం వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తున్నామని, పండుగల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్ మార్గదర్శకత్వంలో చింతగూడ వాగు వద్ద చేపట్టిన ముందస్తు శుభ్రత పనులతో సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజల సహకారంతో పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కౌన్సిలర్ ఆలియా ,ముబీన్ తెలిపారు.

# జైపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,

- పోలీస్ స్టేషన్ నిర్వహణ,సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,రోడ్డు ప్రమాదాల నివారణపై ఆదేశాలు,
- మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14, 2026:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జైపూర్ పోలీస్ స్టేషన్ ను బుధవారం రోజున రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,సిబ్బంది విధుల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ,స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో




మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,కేసులు మరియు రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు.నేరాల నియంత్రణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సీపీ సూచించారు. రౌడీషీటర్లు,సస్పెక్ట్ షీట్‌లో ఉన్న వ్యక్తులు,ఇతర నేరస్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ,వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.

పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ మేనేజ్‌మెంట్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.స్టేషన్ పరిసరాలు, రికార్డులు,ఫైళ్లు, పరికరాలు,పని ప్రదేశాలను పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని తెలిపారు.

స్టేషన్‌లో విధులు నిర్వహించే ప్రతి అధికారి,సిబ్బందికి సీసీటీఎన్ఎస్‌పై పూర్తి అవగాహన ఉండాలని, అవసరమైన వారికి శిక్షణ అందించి వ్యవస్థపై పూర్తి పట్టు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన



కల్పించాలని తెలిపారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు**

ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీపీ ఆదేశించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి,సంబంధిత శాఖల సమన్వయంతో హెచ్చరిక బోర్డులు, రహదారి సూచికలు, రంబుల్ స్ట్రిప్స్ తదితర భద్రతా ఏర్పాట్లు చేయించాలని సూచించారు.

అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం,హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం,రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల్లో రోడ్డు భద్రతపై నిరంతరం అవగాహన కల్పిస్తూ, ప్రమాదాల నివారణకు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

# కమీషన్లు పంచుకునేందుకు సింగరేణిని కొల్లగొడుతున్నారు: కేటీఆర్

గోదావరిఖని: సింగరేణిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. వాటాలు కుదరక నైనీ టెండర్లను రద్దు చేశారని ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సింగరేణి కార్మిక గర్జన' కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని ఈమేరకు ప్రసంగించారు.

"సింగరేణిలో నైనీ కుంభకోణాన్ని అడ్డుకున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. తద్వారా ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు మిగిలాయన్నారు. వాటాలు కుదరక కుంభకోణాలను వారే బయటపెట్టుకుంటున్నారు. సైట్ విజిట్ సర్టిఫికేట్ రూల్ పేరిట రూ.10 వేల కోట్ల స్కామ్ జరిగింది. సోలార్, జిలెటిన్ స్టిక్స్‌తోపాటు మరో నాలుగైదు కుంభకోణాలు జరిగాయి.

ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశాం. సింగరేణి కార్మికుల జీవితాలను ఆగం చేస్తున్నారని విచారణ కోరాం. సింగరేణిలో చోరీ జరిగింది.. నువ్వే పట్టుకోవాలని ఆయన ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఒకరికొకరు కాపాడుకుని.. కమీషన్లు పంచుకునేందుకు సింగరేణిని కొల్లగొడుతున్నారు" కేటీఆర్ ఆరోపించారు.

# ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేద కుటుంబాల్లో వెలుగులు : పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 14.**

మణుగూరు మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు, పట్టాల పంపిణీ ద్వారా వారి సొంతింటి కలను నిజం చేసేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.పేదల సంక్షేమం, నిరుపేద కుటుంబాలకు గృహ భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని,



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి భరోసా కలగడంతో పాటు వారి జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తాయని అన్నారు.పేదల సంక్షేమమే లక్ష్యంగా, ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి భరోసా కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీవో, హౌసింగ్ ఏఈ, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, మైనారిటీ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు : ఎంపీడీవో సంకీర్త్.

**పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జన సముద్రం న్యూస్ , అక్టోబర్ 14.**

గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ఐటీడీఏ భద్రాచలం ద్వారా వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పినపాక మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంకీర్త్ తెలిపారు. ఈ అవకాశాలను అర్హులైన గిరిజన యువత సద్వినియోగం చేసుకునేలా గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఐటీ హెల్ప్‌డెస్క్ అటెండెంట్, టైలరింగ్, బ్యూటీ థెరపిస్ట్, వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, గెస్ట్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ తదితర కోర్సుల్లో శిక్షణ పొందేందుకు అవకాశం ఉందన్నారు. కోర్సును బట్టి 18 నుంచి 30 లేదా 35 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని, విద్యార్హతలు కోర్సును బట్టి పదో తరగతి లేదా ఇంటర్మీడియట్‌గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

ప్రతి గ్రామంలో అర్హులైన గిరిజన నిరుద్యోగ యువతీ



యువకులను గుర్తించి, వాట్సాప్ గ్రూపులు, గ్రామసభలు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా శిక్షణ కార్యక్రమాల వివరాలను తెలియజేయాలని, ఆసక్తి ఉన్న యువత దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించడంతో పాటు, కోర్సుల ఎంపిక, అర్హతలు, దరఖాస్తు విధానంపై అవసరమైన సమాచారం వారికి అందించాలని కోరారు. గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ అవకాశాలు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.మరిన్ని వివరాల కోసం 79931 02529, 94413 90232 నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.

# రీ- సర్వే ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారం,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14, 2026:**

ప్రభుత్వం చేపట్టిన రీ- సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం చందనాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో మండల తహసిల్దార్, బి-విభాగం పర్యవేక్షకులు, లక్షెట్టిపేట మండలం లింగాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ల్యాండ్ సర్వే రికార్డ్స్ ఎ.డి., మండల తహసిల్దార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ భూ రికార్డుల వివరాలను పరిశీలించడం, సంబంధిత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. భూముల రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని, గ్రామస్థుల భాగస్వామ్యంతో సర్వే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పాత భూ రికార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూముల విస్తీర్ణం, హద్దులు, యాజమాన్య వివరాలకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. రీ-



సర్వే ద్వారా ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో కొలిచి, హద్దులను సాంకేతిక పరికరాల సహాయంతో వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి సంబంధిత రికార్డులు, మ్యాపులను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల సరిహద్దులలో ప్రభుత్వ భూములు, ఇతర భూముల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీ-సర్వే నిర్వహించే తేదీకి సంబంధించి భూయజమానులకు ముందుగానే నోటీసులు అందజేయడం జరుగుతుందని, నోటీసులో పేర్కొన్న తేదీన భూయజమానులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని, వాస్తవ హద్దులను సర్వే సిబ్బందికి చూపించి, రికార్డులలో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. తద్వారా భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించడంతో పాటు, భూముల యాజమాన్య వివరాలను స్పష్టంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తుల్జా భవాని ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వడ్త్య రమేష్

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండపల్లి డిండి మండలంలోని ఉమ్మడి వీరబోయన పల్లి ప్రస్తుత శక్రు తండా గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన నూతన శ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయాన్ని బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులు రమేష్ నాయక్ ను ఘనంగా సత్కరించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో శక్రూ తండా సర్పంచ్ కేతవత్ బాధ్య నాయక్,రమావత్ రెడ్యానాయక్,నారాయణ సింగ్,తావుర్య,రమేష్ నాయక్,దశరథ్,రంజిత్,గన్య, లక్ష్మణ్,యాకూబ్,పుల్ సింగ్,శంకర్,నేనావత్ శ్రీను, శ్రీను,శంకర్,రవీందర్,సిత్య, పాండు, తిరుపతి,నిరంజన్, దేవీలాల్, రెక్కీలాల్,దశరథం,శివకుమార్, తండా ప్రజలు పాల్గొనారు.





# అధికారిక కార్యకలాపాలలో తెలుగు భాష వినియోగాన్ని విస్తృతం చేయాలి

- స.హ. చట్టం క్రింద నిర్ణీత గడువులో పారదర్శకంగా సమాచారం అందించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14, 2026:**

ప్రభుత్వ కార్యాలయాలలో అధికారిక కార్యకలాపాలను వీలైనంత వరకు తెలుగులోనే నిర్వహిస్తూ, సామాన్య ప్రజలకు ప్రభుత్వ సేవలు, పథకాలు, అధికారిక సమాచారాన్ని సులభంగా అర్థమయ్యే భాషలో అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన అధికార భాష అమలు సమావేశం, సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ అధికారిక కార్యకలాపాలలో తెలుగు భాష వినియోగాన్ని పెంపొందించాలని తెలిపారు. మన భావాలను వ్యక్తపరచడానికి పుట్టినప్పటి నుంచి ఉపయోగించే మాతృభాష తెలుగు అని, ప్రతి రంగంలోనూ తెలుగు భాష వినియోగాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. "దేశ భాషలందు తెలుగు లెస్స" అనే గొప్పతనాన్ని గుర్తుచేస్తూ, మన భాషను కాపాడుకోవడం, భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, శంకుస్థాపన కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు, అధికారుల నామఫలకాలు, హోదాలు, హాజరు రిజిస్టర్లు, సెలవు దరఖాస్తులు, కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు,, సిబ్బందికి సంబంధించిన ఇతర అధికారిక పత్రాలలో వీలైనంత వరకు తెలుగు భాషను ఉపయోగించాలని తెలిపారు.





ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించే కార్యక్రమాలు ప్రజలకు అర్థమయ్యే భాషలో ఉండాలని, క్షేత్రస్థాయి కార్యాలయాల వరకు అధికారిక కార్యకలాపాలలో తెలుగు వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అర్థమయ్యే భాషలో సమాచారాన్ని అందించడం ద్వారా తెలుగు భాష అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ తెలుగు భాష వినియోగం క్రమంగా తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు తమ రోజువారీ విధుల నిర్వహణలో తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలలో తెలుగు భాషను విస్తృతంగా ఉపయోగించాలని, సమాచార హక్కు చట్టం క్రింద అందించే సమాధానాలను కూడా సాధ్యమైనంత వరకు తెలుగులో అందించాలని తెలిపారు.

### సమాచార హక్కు చట్టం పారదర్శకంగా నిర్వహించాలి

సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం--2005 ప్రకారం దరఖాస్తుదారులకు నిర్ణీత గడువులో సమాచారాన్ని అందిస్తూ పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించాలని తెలిపారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు సేవలందించడమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన బాధ్యతని, సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన సమాచారాన్ని అందించడం అధికారుల విధి అని తెలిపారు. దరఖాస్తులో కోరిన సమాచారం తమ శాఖకు సంబంధించనప్పుడు, చట్టంలోని నిబంధనల ప్రకారం సంబంధిత శాఖకు దరఖాస్తును బదిలీ చేసి దరఖాస్తుదారునికి సమాచారం అందించాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి హృదయ స్పందన వంటిదని, చైతన్యవంతమైన ప్రజలతోనే ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పనితీరు, నిర్ణయాలు, అందుబాటులో ఉన్న సమాచారం గురించి తెలుసుకునే అవకాశాన్ని సమాచార హక్కు చట్టం కల్పిస్తుందని తెలిపారు. ఈ చట్టంపై అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండి, దరఖాస్తులను బాధ్యతాయుతంగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు సమాచారాన్ని పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించాలని, సమాచార హక్కు చట్టం క్రింద దరఖాస్తు అందిన 30 రోజులలోగా సంబంధిత సమాచారాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుపై తీసుకున్న చర్యల గురించి దరఖాస్తుదారులకు తెలియజేయాలని, చట్టప్రకారం అందించదగిన సమాచారాన్ని నిర్ణీత గడువులో అందించాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం క్రింద వచ్చే దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, చట్టబద్ధమైన విధానాలను పాటించాలని తెలిపారు. అనంతరం సమాచార హక్కు చట్టం, సెక్షన్లపై అధికారులకు అవగాహన కల్పించి, సమాచార హక్కు చట్టం పారదర్శకంగా ,జవాబుదారీతనంతో అమలు చేస్తామని అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.

అంతకుముందు జిల్లాలో బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ అధికారుల ప్రతినిధులతో కలిసి గోడప్రతులను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ వనదుర్గ భవానీ అమ్మవారిని దర్శించుకున్న కేఎల్ గ్రూప్ అధినేత కొండ లక్ష్మణ్ దంపతులు





**(జనసముద్రం న్యూస్)జగిత్యాల జిల్లా ,అక్టోబర్ 14:**

జగిత్యాల పట్టణంలో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కేఎల్ గ్రూప్ అధినేత కొండ లక్ష్మణ్, అరుణ దంపతులు బుధవారం శ్రీ వనదుర్గ భవానీ అమ్మవారిని దర్శించుకున్నారు.

తమ నివాసం నుంచి ఊరేగింపుగా బయలుదేరిన కొండ లక్ష్మణ్, అరుణ దంపతులు ముందుగా భవానీ, హరిద్ర గణపతి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ వనదుర్గ భవానీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వచనాలు పొందారు.

ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కొండ లక్ష్మణ్ దంపతుల కుమారులు ఉపేంద్ర, ఉదయ్ కుమార్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తొలగించిన ప్రభుత్వ పాఠశాల భారీ గోడ

- కాపాడుదాం ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని
- మాజీ మండల్ కోఆప్షన్ ఎండి రుక్మద్దీన్

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14**



తర్నికల్ గ్రామ పంచాయతీలో గల ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్నటువంటి ప్రహరీ గోడ నూతన నిర్మాణాన్ని అరికట్టడానికి గ్రామ యువకులు పూర్వ విద్యార్థులు ఎంతో శోక సంముద్రంలో ఉన్నారు కావున అందరూ ఈ న్యాయపోరాటంలో భాగస్వాములై ప్రతి ఒక్కరూ రావాల్సిందిగా కోరుచున్నాము చైన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి మరియు ప్రధానోపాధ్యాయులు ధర్మేందర్ రావ్ అరాచకాని అరికట్టడానికి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లోనీ పని ఏకాభిప్రాయంతో ఎవరు నాకు అడ్డు లేరని అహంకారంతో తీసుకున్న నిర్ణయాన్ని పూర్వ విద్యార్థులందరూ ఈ నిర్ణయాన్ని తుంగల తొక్కి స్కూల్ గోడను కాపాడుకుందాం ఈ తీరును ఏమిటి అనగా అధికార బలంతో ఆ ప్రహరీ గోడను తొలగించి ఎటువంటి తీర్మానం లేకుండా నిర్మించి ఖాళీ స్థలాన్ని ఆయన సొంత అవసరానికి తీసుకున్నారని ఆయన వాళ్ల అనుచరులతో అనడం జరిగింది. కావున ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రహరీ గోడను పాతది యధావిధిగా కొనసాగించాలని చెప్పడం జరిగింది. అయినా కూడా అందరి సమక్షంలో వచ్చి ఒప్పుకున్నాడు ఒప్పుకోని కూడా కక్షపూర్వకంగా రాజకీయం అతని మనసులో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో రాజకీయం చేస్తున్నాడు కావున ఇట్టి విషయంలో అందరూ భాగస్వామ్యం కావాలి ఎవరి ఇంటి కోసమో ఎవరి బాగు కోసం కాదు బావి తరాల కోసం ఈ పోరాటం శాంతియుతంగా మన ప్రభుత్వ పాఠశాలలో స్థలాన్ని కాపాడుకుందాం చదువుకున్న ప్రతి ఒక్క పూర్వ విద్యార్థులు తప్పక పాల్గొనాలని మా యొక్క మనవి చేయడం జరుగుతుంది.

# రూ.80 వేల అప్పు కోసం హత్య.. నిందితుడి అరెస్ట్.

**జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 14.**

- డబ్బుల విషయంలో పాత కక్షలు,బెల్టుతో గొంతు బిగించి హత్య చేసినట్లు పోలీసుల వెల్లడి.
- మోటార్‌సైకిల్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం.



రూ.80 వేల అప్పు విషయంలో నెలకొన్న వివాదం హత్యకు దారితీసింది. కలవల నాగారం గ్రామానికి చెందిన బాధావత్ రవిచంద్ర హత్య కేసులో కరకగూడెంకు చెందిన మహమ్మద్ ఇమ్రాన్‌ను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కలవల నాగారానికి చెందిన బాధావత్ విజయ తన కుమారుడు రవిచంద్రను మహమ్మద్ ఇమ్రాన్ ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో హత్య చేశాడని అక్టోబర్ 12న కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

విచారణలో భాగంగా రవిచంద్ర నిందితుడు ఇమ్రాన్‌కు రూ.80 వేలు అప్పుగా ఇచ్చినట్లు, ఆ డబ్బుల విషయంలో ఇద్దరి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో అక్టోబర్ 11 రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో పథకం ప్రకారం ఇమ్రాన్ రవిచంద్రను మోటార్‌సైకిల్‌పై కలవల నాగారం గ్రామ శివారుకు తీసుకెళ్లినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అక్కడ రవిచంద్రపై దాడి చేసి, బెల్టుతో మెడకు బిగించి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడు ఇమ్రాన్‌ను అక్టోబర్ 14న అతని ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. హత్యకు ఉపయోగించినట్లు భావిస్తున్న మోటార్‌సైకిల్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు,ఈ ఘటనపై కేసు దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

# హత్తినిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- పాల్గొన్న సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి

**జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14, 2026:**





దహెగాంమండలంలోని హత్తిని గ్రామంలో భాజపా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నార వనజ ఆధ్వర్యంలో ఆమె నివాసంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో సందడి చేశారు. ఈ సందర్భంగా నార వనజ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ఆత్మీయతకు, ప్రకృతితో మనకున్న అనుబంధానికి బతుకమ్మ పండుగ నిదర్శనమని అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, మహిళల ఐక్యతను చాటిచెప్పే పూల పండుగ బతుకమ్మ అని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# రోడ్డు పక్కనే గోతులు... గ్రామ ప్రజల అవస్థలు...!

- వరి కోతల వేళ ధాన్యం తరలింపునకు ఇబ్బందులు తలెత్తుతాయని గ్రామస్తుల ఆందోళన.
- పెంటన్నగూడెం గ్రామస్తులు,వాహనదారుల ఇబ్బందులు.

**పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జన సముద్రం న్యూస్, అక్టోబర్ 14.**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని పెంటన్నగూడెం గ్రామంలో ప్రధాన సీసీ రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ లేకపోవడంతో గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో రహదారి పక్కన లోతైన గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలోని పలు ప్రాంతాల్లో రహదారి వెంబటి సుమారు మీటరు లోతుతో గోతులు కనిపిస్తున్నాయి అంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు.

- వరి కోతల వేళ మరింత ప్రమాదం...!

మరో 20 రోజుల్లో వరి కోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామంలోకి ధాన్యం లోడింగ్ కోసం లారీలు రాకపోకలు సాగించనున్నాయి. రహదారి పక్కన గ్రావెల్ లేకపోవడంతో భారీ వాహనాల రాకపోకల సమయంలో సీసీ రోడ్డు అంచులు దెబ్బతిని, రోడ్డు పగుళ్లు ఏర్పడి ముక్కలయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ సనప అనిత స్పందించి, సీసీ రోడ్డుకు ఇరువైపులా తక్షణమే గ్రావెల్ పోయించి, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పంట చేతికొచ్చే సమయంలో రహదారి సమస్య రైతులకు అదనపు ఇబ్బందిగా మారకముందే అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

- గ్రామ సర్పంచ్ సనప అనిత వివరణ :

పెంటన్నగూడెం గ్రామంలో రహదారికి ఇరువైపులా గ్రావెల్ లేకపోవడంతో గ్రామస్తులు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్య మా దృష్టికి వచ్చింది. త్వరలో అధికారుల సహకారంతో గ్రావెల్ పోయించి సమస్య పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తానని తెలిపారు. ఇవే కాకుండా గ్రామంలో నెలకొన్న ఇతర సమస్యలను కూడా తన దృష్టికి తీసుకువస్తే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# కుందుర్పిలో ఘనంగా ఆర్ టిఐ 21వ ఆవర్బవ దినోత్సవం...

**కుందుర్పి, జనసముద్రం అక్టోబర్ 14 న్యూస్ :**



మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆర్టిఐ 21వ , ఆవిర్భావం దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు రెవిన్యూ అధికారులు ఆర్,టి, చట్టం గురించి ప్రసంగించినారు ఈ సభకు సభాధ్యక్షులుగా అధ్యక్షులు, గాజుల శ్రీనివాసులు వ్యవహరించారు.

గౌరవాధ్యక్షులు, బెస్తరపల్లి బి. కే గోపాల్ , ఈసందర్భంగా మాట్లాడుతూ. ఈచట్టాన్ని దుర్వినియెగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు చట్టం పట్ల చైతన్యవంతులై సమాజ హిత సమాచారం కోసం ఆర్టీ ఐ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని, ఏ పని చేయాలన్నా చెయ్యి తాడపక పోతే రెవిన్యూ అధికారులు పనిచేయడం లేదని విమర్శించారు. అధికారులకు ప్రజల పనిని జరగాలంటే చేయి తడపక పోతే కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారని తెలిపారు. డిటి. అధికారి తిప్పేస్వామి మాట్లాడుతూ. సమాచారం కోరే వ్యక్తులు వ్యక్తిగతంగా కాకుండా,సంఘం కోసం సమాచారంను దరఖాస్తు చేయాలన్నారు. అలాచేసిన వారికి నెలరోజుల లోగా సమాచారం అధికారులు తెలియజేస్తారని చెప్పారు. అధికారులు అలా సమాచారం అవ్వనిచో తొలత ఆర్డిఓ ,అక్కడ సమాచారం రానిచో రెండో ఆపిల్ కమిషనర్ ఆర్టీఐ చే దరఖాస్తును చేసుకోవాలని సూచించారు. అత్యవసర ప్రాణాపాయ స్థితిలో అయితే ఆ సమాచారంను 48 గంటలలో అధికారులు సమాచారం అందిస్తారని తెలిపారు. రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మలయనూర్ ఈరన్న. జనరల్ సెక్రెటరీ పి రామదాసు .కార్యదర్శి జాకీ అలియాస్ శివమూర్తి. బిక్యాషియర్ జి గోవిందరాజులు మరియు ఆర్టిఐ మహిళా కమిటీఅధ్యక్షురాలు కవిత ఉపాధ్యక్షురాలు బెస్తరపల్లి సుమలత. బోర్లు నాగరాజు. దాసరి కిష్టప్ప. మలయనూర్ నాగభూషణ. బండిమీద పల్లి ఈరన్న కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# 5 లక్షల ఎల్ఓసీ అందజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం.

**పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జన సముద్రం న్యూస్ , అక్టోబర్ 14.**



పినపాక మండలం, పొట్లపల్లి గ్రామానికి చెందిన వల్లేపోగు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో, ఆయన వైద్య చికిత్స నిమిత్తం రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్స పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు వైద్యపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు అర్హత మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మద్దెల సమ్మయ్య, మాజీ సర్పంచ్ తోలేం కళ్యాణి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తోలేం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికసంస్థఎన్నికలరిజర్వేషన్లలో అన్ని వర్గాలకు అవకాశం



**పల్లె పండుగ 3.0లో కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్లు**

**కోవూరులో పలు అభివృద్ధి పనుల కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

నెల్లూరు, అక్టోబర్ 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

కూటమి ప్రభుత్వంలో రానున్న స్థానిక సంస్థల రిజర్వేషన్లలో అన్ని కేటగిరీలకు సమపాళ్లలో సీట్లను కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుధవారం కోవూరులో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా బీసీలకు మహిళలకు పెద్దపీట వేశారని, అలాగే మిగిలిన వారికి సైతం ఎక్కడ తారతమ్యం లేకుండా కేటాయించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 28 నెలలు అయితే ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు,ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామన్నారు. గ్రామాలలో 10 కోట్ల మేర పల్లె పండుగలో భాగంగా నిధులు కేటాయించారని వాటిలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

అదేవిధంగా మిగిలిన డ్రైనేజీలు సమస్యలు వంటివి కూడా పరిష్కరిస్తామన్నారు. అభివృద్ధిని సంక్షేమాన్ని గుర్తుపెట్టుకుని ప్రజలు ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించాలన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని దానిని ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరులో అభివృద్ధి జాతర

- **4 కోట్లతో పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి నారాయణ**
- **డిసెంబర్ నాటికి ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్.. నెల్లూరును దోమలు లేని నగరంగా మారుస్తాం: మంత్రి నారాయణ**
- **రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు 50 వేల కోట్లు**
- **సీఎం చంద్రబాబు పాలనపై మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు**
- **జూన్ 12 నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి.. నెల్లూరు సిటీలో జోరుగా అభివృద్ధి పనులు**



నెల్లూరు, అక్టోబర్ 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి జాతర జోరుగా సాగుతుండగా, నేడు 9 డివిజన్లలో 4 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి నారాయణ శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

**ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ..**

కూటమి కమిటీ చర్చలు పూర్తయిన తర్వాతే అభ్యర్థుల ప్రకటన ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకంగా 50 వేల కోట్లు మంజూరు చేశారని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ ప్రభుత్వం కూడా ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాల్టీల్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గత ప్రభుత్వం రాజకీయ కక్షతో ఆపేసిన అభివృద్ధి పనులన్నింటినీ ఇప్పుడు తిరిగి ప్రారంభించామని పేర్కొన్నారు. నెల్లూరు నగరంలో ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వడంతో పాటు, సంగం బ్యారేజీ నీటిని అందిస్తామని, అలాగే 800 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు వేగంగా జరుగుతున్నాయని, జూన్ 12 నాటికి ఆ పనులన్నీ పూర్తి చేసి నెల్లూరును దోమలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని పక్కాగా నెరవేరుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత,కార్పొరేషన్ ఎస్ఈ జానీ,హెల్త్ ఆఫీసర్ దినేష్ కుమార్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు,మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి,డివిజన్ల కూటమి నేతలు పాల్గొన్నారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహణ

## హాజరైన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ జైపాల్ యాదవ్ గారు





కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గౌరిపల్లి గ్రామంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నులపండువగా నిర్వహించారు.

ఈ ఆధ్యాత్మిక వేడుకకు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జైపాల్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలునిర్వహించి,వేదపండితులమంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఆశీస్సులు పొందారు.

అనంతరం జైపాల్ యాదవ్ మాట్లాడుతూ..

గ్రామాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో భక్తిభావం, ఐక్యత, సోదరభావం మరింత పెంపొందుతాయని పేర్కొన్నారు. ధార్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య పరస్పర సత్సంబంధాలను బలోపేతం చేస్తాయని తెలిపారు.

పంచముఖ ఆంజనేయ స్వామివారి దివ్య ఆశీస్సులతో గౌరిపల్లి గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన మనసారా ఆకాంక్షించారు.

ఈ మహోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వైసీపీకి ఓటమి భయం అందుకే ఆరాటం: మంత్రి నారాయణ ఫైర్

- **చట్టప్రకారమే ఎన్నికల ప్రక్రియ**
- **రోస్టర్ ప్రకారమే రిజర్వేషన్లు.**
- **టీవీ లైవ్‌ల కోసమే వైసీపీ ఆరాటం**
- **మంచి చేసేవారికే ఓటేయండి: మంత్రి నారాయణ**




నెల్లూరు, అక్టోబర్ 14, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై వైఎస్సార్‌సీపీ నేతలు చేస్తున్న అర్థం పర్థం లేని ఆరోపణలపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వార్డుల విభజన, రిజర్వేషన్లు ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా పూర్తి చట్టప్రకారం, పారదర్శకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని కలెక్టర్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ బీసీ కోటాలో పోటీ చేయాలనుకున్నంత మాత్రాన రిజర్వేషన్లు మార్చలేదని, రోస్టర్ ప్రకారమే మేయర్ స్థానం ఓసీ జనరల్‌గా ఖరారైందని తెలిపారు. తన నియోజకవర్గంలోనూ పలు డివిజన్ల రిజర్వేషన్లు మారినా తాము జోక్యం చేసుకోలేదని, ఓటమి భయంతోనే వైసీపీ ఉనికి కోసం ఆరాటపడుతోందని ధ్వజమెత్తిన మంత్రి, కేవలం టీవీలలో లైవ్‌లు మరియు పేపర్లలో ఉండాలనే ఉద్దేశంతోనే ఆ పార్టీ నాయకులు నిరాధార విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశాంత వాతావరణంలో, పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిష్పక్షపాతంగా జరిగే ఈ ఎన్నికల్లో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని మంచి చేసే వారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

# బాపూజీ కలలుగన్న స్వరాజ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## భీమవరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ







భీమవరం అక్టోబర్ 14

జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని దీవించాలని, బాపూజీ కలలుగన్న స్వరాజ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. మంగళవారం భీమవరంలో హైబ్రిడ్ యాన్యుటి మోడల్ లో భాగంగా 19వ వార్డు నాచువారి సెంటర్ లో సీసీ రోడ్డు శంకుస్థాపన, ఎఫ్ సిఐ గోడౌన్ రైల్వే అండర్ పాస్ నుండి విస్సా కోడేరు వంతెన డౌన్ వరకు రిటైనింగ్ వాల్, సీసీ రోడ్డు శంకుస్థాపన, 34వ వార్డు రామాలయం వరకు సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే అంజిబాబు, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి లు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు.

భీమవరం నియోజక వర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, మిగిలి ఉన్న పనులు కూడా దశలు వారీగా పూర్తి చేస్తామని అన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పూర్తి చెయ్యాలనిఅధికారులను,కాంట్రాక్టర్లనుఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమం, పిల్లలు భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వారు కోరారు.

కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను పక్కాగా అమలు చేయాలి

## జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశం



నెల్లూరు, అక్టోబర్ 13: జనసముద్రం జిల్లా ప్రతినిధి.

బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు.

మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ అధ్యక్షతన బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై జిల్లా స్థాయి కమిటీ (డీఎల్‌సీ) సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో (హెచ్‌సీఎఫ్‌లు) బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ వ్యర్థాలతో కలపకుండా, వ్యర్థాలు ఉత్పత్తి అయిన ప్రదేశంలోనే నిర్దేశిత రంగుల కోడ్‌కు అనుగుణమైన సంచులు, కంటైనర్లలో వేర్వేరుగా సేకరించాలని స్పష్టం చేశారు.

ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాలను సురక్షితంగా నిర్వహించడం, తగిన విధంగా నిల్వ చేయడం, అధీకృత కామన్ బయోమెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ (సీబీడబ్ల్యూటీఎఫ్)కి సకాలంలోఅప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అన్ని ఆరోగ్య సంరక్షణ కేంద్రాల నుంచి బయోమెడికల్ వ్యర్థాలను క్రమం తప్పకుండా సేకరించడం, నిబంధనలకు అనుగుణంగా సురక్షితంగా రవాణా చేయడం, శుద్ధి చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో తుది నిర్వహణ చేపట్టడం వంటి బాధ్యతలను సంబంధిత అధీకృత సంస్థ సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

ఈ ప్రక్రియలో సంబంధిత సిబ్బందికి తగిన అవగాహన కల్పించడం,రికార్డులనుసక్రమంగా నిర్వహించడం, నిరంతర పర్యవేక్షణ చేపట్టడం అత్యంత ముఖ్యమన్నారు.

బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్త, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు లేదు నీళ్లు లేవు ప్రభుత్వ స్పందన లేదు రైతుకు దిక్కులేదు అన్నదాతల కష్టాలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎకరాకు 1 లక్ష రూపాయల పరిహారం అందించాలని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి డిమాండ్



అక్టోబర్ 13: జనసముద్రం జిల్లా ప్రతినిధి.

పచ్చగా కళకళలాడాల్సిన వరి పొలాలు, కరెంటు లేక...నీళ్లులేక.. ఎండిపోతుండటంతో అన్నదాతలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు లక్ష్మీ నర్సింహ రెడ్డి అన్నారు. బుధవారం రోజున కడ్తాల్ మండల కేంద్రంలోపలువ్యవసాయపొలాలను పరిశీలించారు , అదేవిధంగా తాను నాటిన ఐదెకరాల వరి పంట కరెంటు లేక ఎండిపోవడం దుఃఖాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని అన్నారు .ఎంతో కష్టపడి, పెట్టుబడులు పెట్టి సాగు చేసిన వరి పంటకు సాగునీరు అందక, మరోవైపు విద్యుత్ లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు.

పంట చేతికొచ్చే సమయంలో ఎదురవుతున్న ఈ పరిస్థితులు తమను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉందని అన్నారు.

వరి పంటలకు కీలకమైన సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా, సాగునీటి లభ్యత ఎంతో అవసరమని, అలాంటి సమయంలో సరైన సరఫరా లేకపోవడం వల్ల పంటలు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకవైపు పెట్టుబడుల భారం, మరోవైపు ఇంకోవైపు విద్యుత్ సమస్యలు, ప్రభుత్వ అసమర్థత తమను కుంగదీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే గుర్తించి, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎండిపోతున్న పంటలను కాపాడి, అన్నదాతలకు న్యాయం చేయాలని అదేవిధంగా వీరన్న ఎండిపోయిన పంటలకు ఎకరాకు 1,00,000/- రూలు పంట నష్టం పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మల్లాయపాలెంలో రూ.36 లక్షలతో నిర్మించిన

## విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన....ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.14.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం....

గుడివాడ రూరల్ మండలం మల్లాయపాలెం గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం ప్రారంభించారు. నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం క్లినిక్‌లో అందుబాటులో ఉండే వైద్య సదుపాయాలను పరిశీలించారు.

అనంతరం గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు కృషి చేస్తున్నకార్మికులను ఎమ్మెల్యే రాము సన్మానించారు. గ్రామస్తులతో మాట్లాడి స్థానిక సమస్యలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్యం, పరిశుభ్రమైన పరిసరాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గించేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు ఉండటం వల్ల వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందే అవకాశం ఉంటుందన్నారు.



గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్యం, పారిశుద్ధ్యం వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తామని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చేలా ఉండాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎండి రషీద్ బేగ్, సమ్మెట బ్రహ్మాజీ, వర్రె నాగరాజు, పంచాయతీరాజ్ ఏఈ సూరిబాబు,మల్లాయపాలెం నాయకులు:- మహమ్మద్ ఇషాక్, షేక్ నూర్ అహ్మద్, జానీ భాష, ఖాదర్, అబ్దుల్లా బేక్, మహమ్మద్ వజీర్, జే.ఎస్.పి. జబీ ఖాన్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## కృష్ణా మహోత్సవ్ వేదికపై తమిళనాడు సీఎం విజయ్‌కు....ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గౌరవ సత్కారం





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.14.**

తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ విజయవాడ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి కృష్ణా మహోత్సవ్ వేడుకల్లో పాల్గొన్న సీఎం విజయ్‌కు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఘనంగా సత్కరించారు.

కృష్ణా మహోత్సవ్ వేదికపై తమిళనాడు సీఎం విజయ్‌కు ఎమ్మెల్యే రాము శాలువా కప్పి గౌరవించారు. అనంతరం ఆయనతో కరచాలనం చేస్తూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం కృష్ణా మహోత్సవ్ వేదికపై ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు,దళపతి విజయ్ ప్రసంగించారు. విజయవాడ ఖ్యాతిని, కృష్ణా ప్రాంత సాంస్కృతిక వైభవాన్ని జాతీయస్థాయిలో చాటిచెప్పేలా కృష్ణా మహోత్సవ్ వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ వర్ల రామయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో 11 ఆలయాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### రాబోవు గోదావరి పుష్కరాల నేపథ్యంలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపిన బొమ్మిడి నాయకర్







**నరసాపురం అక్టోబర్ 14 జనసముద్రం ప్రతినిధి**

నరసాపురం నియోజకవర్గంలోని 11 ఆలయాల్లో దేవాదాయ శాఖ నిధులతో చేపట్టనున్న పుష్కరాల అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ బుధవారం ప్రారంభించారు. మొత్తం రూ.3.12 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల ద్వారా పుష్కరాల సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ

పుష్కరాల సందర్భంగా ఆలయాల అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్దిరాజు,జిల్లా మత్స్యకార అధ్యక్షులు మైలా వసంతరావు ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ మరియు నియోజకవర్గ జనసేన టీడీపీ బీజేపీ నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మహా చండీదేవిగా శ్రీ కుంకుళ్లమ్మ

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 14/ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాల్గవ రోజున అమ్మవారు శ్రీ మహా చండీ దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజలు, కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం వద్ద భజన కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## స్థానిక సంస్థల సమన్వయ కమిటీపై జనసైనికుల ఆవేదనను జిల్లా అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లిన చెట్టి చిరంజీవి!

**- క్రియాశీలకంగా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ**

**అనంతగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ :14**

జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, గౌరవ శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారిని అరకు నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చెట్టి చిరంజీవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ జాబితాలో పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా క్రియాశీలకంగా పనిచేస్తున్న అంకితభావం కలిగిన జనసైనికులకు తగిన అవకాశం దక్కలేదని కార్యకర్తల్లో వ్యక్తమవుతున్న ఆవేదనను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం శ్రమిస్తూ, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్తూ, సంస్థాగత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న కార్యకర్తలకు సముచిత గుర్తింపు, ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. అదే సమయంలో, సమన్వయ కమిటీలో నియమితులైన కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారం సైతం జిల్లా అధ్యక్షులు గారి దృష్టికి అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లారు.

పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు న్యాయం జరగాలి! పార్టీ కోసం కష్టపడే నిజమైన కార్యకర్తల సేవలను గుర్తించి, వారి శ్రమకు తగిన గౌరవం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ అంశాలను ప్రస్తావించినట్లు చెట్టి చిరంజీవి వివరించారు. కమిటీల ఏర్పాటు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల సేవలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై పంచకర్ల రమేష్ బాబు సానుకూలంగా





స్పందిస్తూ, జనసైనికులు వ్యక్తం చేసిన ఆవేదనను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెట్టి చిరంజీవితో పాటు అనంతగిరి మండల అధ్యక్షులు చెట్టం మురళి, అరకు జనసేన పార్టీ ఐటీ ఇన్‌చార్జ్ సమర్థి నరేష్, చినలబుడు పంచాయతీ ఇన్‌చార్జ్ పంచాడి అభి, నందుల సుమిత్ర, అనంతగిరి మండలానికి చెందిన వీర మహిళ పాల్గొన్నారు. జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా, క్షేత్రస్థాయిలో కష్టపడే ప్రతి జనసైనికుడికి తగిన గుర్తింపు, గౌరవం, అవకాశం దక్కాలన్నదే తమ ఆకాంక్ష అని నాయకులు పేర్కొన్నారు.

## నౌకా నిర్మాణ (షిప్‌బిల్డింగ్) హబ్‌గాదుగరాజపట్నం.15వేల కోట్లు పెట్టు బడులు

**- మూడు పోర్టుల్లో కలిపి ఏకంగా 5,520 ఎకరాల్లో వివిధ నౌకా నిర్మాణ క్లస్టర్లను అభివృద్ధి**

**- దుగరాజపట్నంలో నేషనల్ షిప్‌బిల్డింగ్‌తో పాటు ప్రత్యేక పోర్టు**

**- ప్రత్యేక పోర్టు క్లస్టర్ కు రూ.15 వేల కోట్ల పెట్టుబడితో అభివృద్ధి..**

**- విద్యుత్, నీటి సరఫరా, అంతర్గత రోడ్లు, డ్రైడాక్స్, భారీప్రజా గోదాముల ఏర్పాటు**

**నెల్లూరు, అక్టోబర్ 14, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నౌకా నిర్మాణ (షిప్‌బిల్డింగ్) హబ్‌గాఅవతరించబోతోంది. వాకాడు మండల పరిధిలో ని దుగరాజపట్నం, మచిలీపట్నం గేట్‌వే పోర్టుల్లో భారీ నౌకా నిర్మాణం, మరమ్మతుల కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ఇందుకోసం ప్రముఖ సంస్థలు మజ్‌గావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్), గోవా షిప్‌యార్డు లిమిటెడ్‌లు రూ.23 వేల కోట్ల భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఆయా సంస్థలు కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మరోవైపు కాకినాడ పోర్టులోనూ యూనిట్ ఏర్పాటు కోసం పలు సంస్థలతో ప్రభుత్వంముమ్మరంగాసంప్రదింపులుజరుపుతోంది. ఈ మూడు పోర్టుల్లో కలిపి ఏకంగా 5,520 ఎకరాల్లో వివిధ నౌకా నిర్మాణ క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు. ఈ భారీ ప్రాజెక్టులు పూర్తయితే ఏటా 2.9 మిలియన్ గ్రాస్ టన్నుల (ఎంజీటీ) సామర్థ్యం రాష్ట్రానికి అందుబాటులోకి రానుంది.




వాకాడు మండలం దుగరాజపట్నంలో నేషనల్ షిప్‌బిల్డింగ్‌తో పాటు ప్రత్యేక పోర్టు క్లస్టర్‌ను రూ.15 వేల కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేసేందుకు మజ్‌గావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్) ముందుకొచ్చింది. కేంద్ర నౌకాయాన మంత్రిత్వశాఖ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న షిప్‌బిల్డింగ్ డెవలప్‌మెంట్ స్కీం కింద ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్నారు. విద్యుత్, నీటి సరఫరా, అంతర్గత రోడ్లు, డ్రైడాక్స్, భారీ గోదాముల ఏర్పాటుకు అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వమే సమకూర్చనుంది. ఈ ప్రాజెక్టు అమలు, పర్యవేక్షణ కోసం విశాఖ పోర్టు అథారిటీ, ఏపీ మారిటైం బోర్డులు సమాన భాగస్వామ్యంతో ఓ ప్రత్యేక ప్రయోజన సంస్థను (ఎస్పీవీ) ఏర్పాటు చేశాయి. దీనికి 'నేషనల్ షిప్‌బిల్డింగ్, హెవీ ఇండస్ట్రీస్ పార్కు-ఏపీ' అని నామకరణం చేశారు. సుమారు 2,170 ఎకరాల్లో నౌకా నిర్మాణ కేంద్రంతో పాటు పారిశ్రామిక సదుపాయాలను ఇక్కడ ఎండీఎల్ అభివృద్ధి చేయనుంది. నౌకా నిర్మాణం, డ్రైడాక్స్, బ్రేక్ వాటర్స్, కార్గో హ్యాండ్లింగ్ పోర్టును అందుబాటులోకి తెస్తుంది. నౌకల తయారీ, మరమ్మతులకు కావాల్సిన స్టీల్ ప్లేట్లు, ఇంజిన్ విడిభాగాలు, పైపింగ్, ఎలక్ట్రికల్ పరికరాలు తయారుచేసే అనుబంధ యూనిట్ల కోసం మరో 1,350 ఎకరాల్లో మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు.

కేప్ సైజ్ నౌకలు, భారీ కంటైనర్ నౌకలు, రక్షణ రంగ నౌకలు ఎలాంటి ఇబ్బంది లేకుండా వచ్చేలా 16–18 మీటర్ల లోతు ఉండేలా నావిగేషన్ ఛానల్ ఏర్పాటు చేస్తారు. దీంతో ఏటా 1.2 ఎంజీటీ సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది.

మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డు లిమిటెడ్ : చారిత్రక మచిలీపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మతుల కోసం భారీ హబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. సుమారు 1,000 ఎకరాల్లో దీనిని నెలకొల్పేందుకు గోవా షిప్‌యార్డు లిమిటెడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టులో ఆ సంస్థ సుమారు రూ.8 వేల కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ఇక్కడ కూడా భారీ నౌకల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 16–18 మీటర్ల లోతు ఉండేలా నావిగేషన్ ఛానల్, ప్రత్యేక బెర్త్‌లు నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఏటా 0.5 ఎంజీటీ సామర్థ్యం అందుబాటులోకి రానుంది.

కాకినాడ పోర్టుకు సహజసిద్ధ అనుకూలత : కాకినాడ గేట్‌వే పోర్టులోనూ నౌకా నిర్మాణ క్లస్టర్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 1,000 ఎకరాల్లో క్లస్టర్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు అనువైన సంస్థ ఎంపిక కోసం కసరత్తు జరుగుతోంది. ఇక్కడ ఎంపికయ్యే సంస్థ నౌకా నిర్మాణంతో పాటు మెరైన్ మాన్యుఫ్యాక్చరింగ్‌సేవలను కూడా అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంటుంది. నౌకల నిర్మాణంలో వాడే భారీ యంత్రాలు, ప్రొపెల్లర్లు, ఇంజిన్లు, పైపింగ్ తయారు చేసే యూనిట్లను ఆ సంస్థే నిర్వహించనుంది.

కాకినాడ పోర్టుకు మరో ప్రత్యేకత కూడా ఉంది. భారీ నౌకల రాకపోకలకు వీలుగా ఇక్కడ 17 మీటర్ల సహజసిద్ధమైన లోతు అందుబాటులో ఉంది. దీంతో సముద్ర గర్భంలో డ్రెడ్జింగ్ చేయాల్సిన అవసరం ఏమాత్రం ఉండదు. అతిపెద్ద సరకు రవాణా నౌకలు, భారీ కంటైనర్ షిప్‌లు సముద్రం నుంచి నేరుగా బెర్త్‌ల దగ్గరకు చేరుకునే సదుపాయం ఇక్కడ ఉండటం ప్రాజెక్టుకు మరింత కలిసిరానుంది..

## మారుమూల గిరిజన గ్రామాల సమస్యలపై జనసేన ప్రత్యేక దృష్టి!

### అనంతగిరి మండల సమస్యల పుస్తకాన్ని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు అందజేసిన జనసేన నాయకులు



**అనంతగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్: 14**

అరకు నియోజకవర్గంలోని అనంతగిరి మండల మారుమూల గిరిజన గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలను జనసేన పార్టీ నాయకులు రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరవ చూపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమగ్రంగా సేకరించి, వాటిని పుస్తక రూపంలో రూపొందించి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా రూరల్ జనసేన పార్టీ అధ్యక్షులు, పెందుర్తి శాసనసభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారికి అందజేశారు. అరకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి శ్రీ చెట్టి చిరంజీవి గారితో కలిసి, అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షులు చిట్టం మురళి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును కలిసి మండలంలోని ప్రధాన సమస్యలను వివరించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో సేకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

మంచినీరు, రహదారులు, విద్య, విద్యుత్ సమస్యలపై వినతి అనంతగిరి మండలంలోని అనేక మారుమూల గ్రామాల్లో తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం, పాఠశాల భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, విద్యుత్ సదుపాయాలకు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయని నాయకులు వివరించారు. ప్రాథమిక సౌకర్యాల కొరత కారణంగా గిరిజన ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ దృష్టికి మండల సమస్యలు అనంతగిరి మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గారికి వివరించినట్లు నాయకులు తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రజల కనీస అవసరాల సాధన, విద్యా సదుపాయాల మెరుగుదలే లక్ష్యంగా మండలంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కేవలం హామీలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు చూపించడమే తమ లక్ష్యమని జనసేన నాయకులు స్పష్టం చేశారు. అనంతగిరి మండల ప్రజల సమస్యలను పుస్తక రూపంలో సమగ్రంగా అందజేయడం ద్వారా వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ కార్యక్రమం లో అరకు నాయకులు నరేష్,వెంకట రావు, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు

## అనంతగిరిలో జనసేన పొలిటికల్ సెన్సేషన్.. వైసీపీ నాయకురాలు నందుల సుమిత్ర జనసేన గూటికి!

### ఎగువ శోభలో మారుతున్న రాజకీయ సమీకరణాలు.. ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో జనసేనలో చేరిక!

**అనంతగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ :14**

అరకు నియోజకవర్గం అనంతగిరి మండలంలో జనసేన పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ఎగువ శోభ పంచాయతీ పరిధిలోని మర్దగుడ గ్రామానికి చెందిన వైసీపీ నాయకురాలు, హెక్టగుడ 3వ వార్డు సభ్యురాలు నందుల సుమిత్ర జనసేన పార్టీలో చేరారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా రూరల్ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే శ్రీ పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పుకుని ఆమె పార్టీలో చేరారు.

అరకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి చెట్టి చిరంజీవి, అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు నందుల సుమిత్రకు జనసేన పార్టీ కండువా కప్పి, శాలువాతో సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు.

నందుల సుమిత్ర చేరికతో జనసేన శ్రేణుల్లో కొత్త ఉత్సాహం! స్థానికంగా ప్రజలతో సంబంధాలు కలిగి ఉన్న నందుల సుమిత్ర జనసేన పార్టీలో చేరడం అనంతగిరి మండల రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఎగువ శోభ పంచాయతీ పరిధిలో పార్టీ బలోపేతానికి ఈ చేరిక దోహదపడుతుందని జనసేన నాయకులు





ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రజలతో మమేకమై పనిచేసే నాయకులు పార్టీలోకి రావడం సంస్థాగత బలోపేతానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేయాలని సూచించారు.

అనంతగిరిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా జనసేన అడుగులు! అరకు నియోజకవర్గంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ నాయకత్వం ముందుకు సాగుతోంది. గ్రామాలు, పంచాయతీల స్థాయిలో ప్రజలతో సంబంధాలను పెంపొందించుకోవడం, స్థానిక సమస్యలపై స్పందించడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై నాయకులు దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో నందుల సుమిత్ర జనసేనలో చేరడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. రానున్న రోజుల్లో మరింత మంది స్థానిక నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అరకు ఐటీ విభాగానికి చెందిన నరేష్, నాయకులు అభిషేక్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. జనసేనలో చేరిన నందుల సుమిత్రకు నాయకులు స్వాగతం పలుకుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

జనసేన బలోపేతమే లక్ష్యం.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం!

## గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.14.**
గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల నాలుగో రోజు....శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారూ భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు
ఉత్సవాల అయిదో రోజు గురువారం శ్రీ గజలక్ష్మి దేవి అలంకరణలో.... అమ్మవారూ భక్తులకు దర్శనమీస్తారని ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ పట్టపు చిన్న, ఈవో కందుల గోపాలరావు తెలిపారు

## శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం (చిన్న శివాలయం)ల



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.14.**
శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం (చిన్న శివాలయం)లో... శ్రీ మహా గౌరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు..
ఉత్సవాల అయిదో రోజు గురువారం శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ నేరుసు సుభాష్ చంద్రబోస్, ఈవో కందుల గోపాలరావు తెలిపారు

## బాల్య వివాహాల నిర్మూలనపై బస్టాండ్ లో అవగాహన




**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా /అక్టోబర్ 14**
ఏలూరు కొత్త బస్టాండ్ ప్రాంగణంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) ఆధ్వర్యంలో బాల్య వివాహాల వ్యతిరేకంపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.క్రాఫ్ చైల్డ్ మ్యారేజ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రొంపిచర్ల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు బాల్య వివాహ నిరోధంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎవరైనా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 112 నంబర్లకు లేదా వార్డ్ సెక్రటరీ, మహిళా సంరక్షణ అధికారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.కమ్యూనిటీ సోషల్ వర్కర్ జి. రాజలక్ష్మి మాట్లాడుతూ.. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, బాలికకు 18 ఏళ్లు, బాలుడికి 21 ఏళ్లు నిండాలని, బాల్యంలో విద్య, ఆరోగ్య హక్కులను కోల్పోకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు.ఆర్. అమరావతి మాట్లాడుతూ... బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలు, చట్టాలపై వివరించారు. నేరానికి పాల్పడితే 2 ఏళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారని తెలిపారు.అనంతరం దేవరపల్లి రాజేష్, రేఖ, చంద్రకళ, కృష్ణవేణి, ప్రయాణికులతో కలిసి బాల్య వివాహ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.

## దేవాదాయ శాఖ కమిషనర్‌ను ఆహ్వానించిన ఈవో త్రినాథరావు

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/ అక్టోబర్ 14/ద్వారక తిరుమల**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమలలో ఈ నెల 21 నుంచి 28 వరకు జరగనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశ్వయుజ మాస తిరు కల్యాణ మహోత్సవాల ఆహ్వాన పత్రికను దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్‌కు దేవస్థానం ఈవో వి. త్రినాథరావు బుధవారం విజయవాడలో అందజేశారు. మహోత్సవాలకు రావాలని ఆహ్వానించారు.



## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మాచర్లలో రాజకీయ విగ్రహాలకు ముసుగులు

### ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు.. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు చర్యలు: కమిషనర్ డి వేణుబాబు

**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 14.**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌కు అనుగుణంగా మాచర్ల పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమలుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు. అదేవిధంగా పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా పట్టణంలో ఎన్నికల నిబంధనలు అమలయ్యేలా ఈ చర్యలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రచార సామగ్రి తొలగింపు, విగ్రహాలకు ముసుగులు వేయడం వంటి చర్యల ద్వారా ఎన్నికల నియమావళి అమలును పర్యవేక్షిస్తున్నారు.

## అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత



**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 14/ద్వారకాతిరుమల**
ద్వారకాతిరుమల క్షేత్రంలో కొలువైఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అర్చకులు వేద మంత్రోచ్ఛారణల నడుమ విశేష అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ లకు ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా అధ్యక్షులు యం.గురు ప్రసాద్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 14;**
స్థానిక సంస్థల ఎన్నికలల్లో అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని పల్నాడు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాడెబోయిన గురు ప్రసాద్ ముదిరాజ్ అన్ని రాజకీయ పార్టీలకు కోరారు. ఇప్పటివరకు అన్ని పార్టీలు ముదిరాజ్ లను ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకున్నాయని, ఈసారి అలా కాకుండా ఈ ఎన్నికల్లో బీసీ లకు రిజర్వ్ ఐన ప్రాంతాల్లోనే కాకుండా రిజర్వేషన్ లేని ప్రాంతాల్లో కూడా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల్లో ఉన్న ముదిరాజ్ నాయకులు, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.



మాడబోయిన గురు ప్రసాద్,
పల్నాడు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు.

## మాచర్ల టీడీపీలో కీలక పరిణామం!

### మాజీ ఎమ్మెల్యే నిమ్మగడ్డ శివరామకృష్ణయ్య కుటుంబంతో పార్టీ అధిష్ఠానం సంప్రదింపులు?

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 14:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే నిమ్మగడ్డ శివరామకృష్ణయ్య కుటుంబం మరోసారి చర్చకు వస్తోందనే అంశం ఆసక్తిని కలిగిస్తోంది. నిమ్మగడ్డ శివరామ కృష్ణయ్య కుటుంబంతో టీడీపీ అధిష్ఠానం సంప్రదింపులు జరుపుతోందనే సమాచారం నేపథ్యంలో స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



పార్టీ పాత నాయకత్వంతో అనుబంధంపై చర్చ

మాచర్ల నియోజకవర్గం నుంచి 1989లో టీడీపీ తరఫున నిమ్మగడ్డ శివరామకృష్ణ ప్రసాద్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నియోజకవర్గ రాజకీయాల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆయన కుటుంబంతో పార్టీ పెద్దలు సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం జరుగుతుంది.
అధికారిక ప్రకటనపై ఆసక్తి
ఈ సంప్రదింపులకు సంబంధించి టీడీపీ అధిష్ఠానం నుంచి గానీ, నిమ్మగడ్డ కుటుంబ సభ్యుల నుంచి గానీ అధికారిక ప్రకటన రావాల్సి ఉంది..

## ముదినేపల్లి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన టి.సూర్య శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్**
**కైకలూరు నియోజకవర్గం ప్రతినిధి:పండు బాబు**
ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం అక్టోబర్ 14: ముదినేపల్లి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ ( ఎస్ఐ) గా టి సూర్య శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు అనంతరం ఆయన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్ లో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బొంగు రవికుమార్ నూతన ఎస్ ఐ టి సూర్య శ్రీనివాస్ కు స్వామివారి దర్శనం అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం ప్రసాదాన్ని అందించి మర్యాదపూర్వకంగా సత్కరించారు






## కుందుర్పిలో ఘనంగా ఆర్ టిఐ 21వ ఆవర్బవ దినోత్సవం

**కుందుర్పి, జనసముద్రం అక్టోబర్ 14 న్యూస్ :**
మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆర్టిఐ 21వ , ఆవిర్భావం దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు రెవిన్యూ అధికారులు ఆర్,టి, చట్టం గురించి ప్రసంగించినారు ఈ సభకు సభాధ్యక్షులుగా అధ్యక్షులు, గాజుల శ్రీనివాసులు వ్యవహరించారు. గౌరవాధ్యక్షులు, బెస్తరపల్లి బి. కే గోపాల్ , ఈసందర్భంగా మాట్లాడుతూ.
ఈచట్టాన్ని దుర్వినియెగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు చట్టం పట్ల చైతన్యవంతులై సమాజ హిత సమాచారం కోసం ఆర్టీ ఐ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని, ఏ పని చేయాలన్నా చెయ్యి తాడపక పోతే రెవిన్యూ అధికారులు పనిచేయడం లేదని విమర్శించారు. అధికారులకు ప్రజల పనిని జరగాలంటే చేయి తడపక పోతే కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారని తెలిపారు.
డిటి.అధికారి తిప్పేస్వామి మాట్లాడుతూ.
సమాచారం కోరే వ్యక్తులు వ్యక్తిగతంగా కాకుండా,సంఘం కోసం సమాచారంను దరఖాస్తు చేయాలన్నారు.
అలాచేసిన వారికి నెలరోజుల లోగా సమాచారం అధికారులు తెలియజేస్తారని చెప్పారు. అధికారులు అలా సమాచారం ఆవ్వనిచో తొలత ఆర్డిఓ ,అక్కడ సమాచారం రానిచో రెండో ఆపిల్ కమిషనర్ ఆర్టీఐ చే దరఖాస్తును చేసుకోవాలని సూచించారు.
అత్యవసర ప్రాణాపాయ స్థితిలో అయితే ఆ సమాచారంను 48 గంటలలో అధికారులు సమాచారం అందిస్తారని తెలిపారు.
రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మలయనూర్ ఈరన్న. జనరల్ సెక్రెటరీ పి రామదాసు .కార్యదర్శి జాకీఅలియాస్‌శివమూర్తి.బిక్యాషియర్‌జిగోవిందరాజు లు మరియు ఆర్టిఐ మహిళా కమిటీఅధ్యక్షురాలు కవిత ఉపాధ్యక్షురాలు బెస్తరపల్లి సుమలత. బోర్లు నాగరాజు. దాసరి కిష్టప్ప. మలయనూర్ నాగభూషణ. బండిమీద పల్లి ఈరన్న కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## కల్మషం లేని నిస్వార్థ నాయకుడు బాపిరాజు

### ఎమ్మెల్యే అంజిబాబు కార్యాలయంలో బాపిరాజు పుట్టినరోజు వేడుకలు

**భీమవరం అక్టోబర్ 15 జనసముద్రం ప్రతినిధి**
ఎటువంటి కల్మషం లేని వ్యక్తి బాపిరాజు అని,నీతి నిజాయితీ నిస్వార్థంతో పని చేస్తున్న బాపిరాజు మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. తెలుగుదేశం పార్టీ 8వ క్లస్టర్ కన్వీనర్ బాంబే స్వీట్స్ అదినేత పొత్తూరి బాపిరాజు పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్ కట్ చేశారు. బాపిరాజును సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.
బాపిరాజు వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందుతూ ప్రజా సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చారని, నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో మరిన్నిఉన్నతపదవులు లభించాలని ఆకాంక్షించారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.






## 27 జెడ్పీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ప్రకటించిన కలెక్టర్

**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/అక్టోబర్ 14**
ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వులు నం.154 తేదీ 12-10-2026 ఆదేశాల మేరకు ఏలూరు జిల్లాలో 27 జెడ్పీటీసీ, 27 ఎంపీపీ అధ్యక్ష పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వెట్రిసెల్వి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 27 జెడ్పీటీసీ స్థానాలకు గాను ఎస్టీలకు 4 (మహిళలు 2, జనరల్ 2), ఎస్సీలకు 6 (మహిళలు 3, జనరల్ 3), బీసీలకు 3 (మహిళ 1, జనరల్ 2), అన్ రిజర్వుడ్ 14 (మహిళలు 7, జనరల్ 7) కేటాయించారు. మొత్తం 27 స్థానాల్లో 13 మహిళలకు, 14 జనరల్ కు కేటాయించారు.



**జెడ్పీటీసీ రిజర్వేషన్లు:**
ఎస్టీ మహిళ: వేలేరుపాడు, జీలుగుమిల్లి
ఎస్టీ జనరల్: బుట్టాయగూడెం, చింతలపూడి
ఎస్సీ మహిళ: జంగారెడ్డిగూడెం, కుక్కునూరు, టి.నర్సాపురం
ఎస్సీ జనరల్: అగిరిపల్లి, చాట్రాయి, పెదపాడు
బీసీ మహిళ: నూజివీడు
బీసీ జనరల్: దెందులూరు, ఏలూరు
అన్ రిజర్వుడ్ మహిళ: ద్వారకా తిరుమల, కామవరపుకోట, లింగపాలెం, ముసునూరు, నిడమర్రు, పెదవేగి, పోలవరం
అన్ రిజర్వుడ్ జనరల్: భీమడోలు, కైకలూరు, కలిదిండి, కొయ్యలగూడెం, మండవల్లి, ముదినేపల్లి, ఉంగుటూరు
ఎంపీపీ అధ్యక్ష పదవులకు
ఎస్టీ మహిళ: వేలేరుపాడు, జీలుగుమిల్లి
ఎస్టీ జనరల్: బుట్టాయగూడెం, కుక్కునూరు
ఎస్సీ మహిళ: చింతలపూడి, ద్వారకా తిరుమల, ముసునూరు
ఎస్సీ జనరల్: కామవరపుకోట, లింగపాలెం, పెదవేగి
బీసీ మహిళ: కలిదిండి
బీసీ జనరల్: కైకలూరు, మండవల్లి
అన్ రిజర్వుడ్ మహిళ: పోలవరం, భీమడోలు, చాట్రాయి, ఏలూరు, కొయ్యలగూడెం, ముదినేపల్లి, ఉంగుటూరు
అన్ రిజర్వుడ్ జనరల్: అగిరిపల్లి, దెందులూరు, జంగారెడ్డిగూడెం, నిడమర్రు, నూజివీడు, పెదపాడు, టి.నర్సాపురం

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

# స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి : నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 14;** స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహాళ్ళి కి అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గం లో కొన్ని అరాచక శక్తులు ఓటర్లను భయ భ్రాంతులు కి గురి చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి, కావున అక్కడ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయటం మంచిదని అన్నారు.


నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు
మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# కుందుర్పిలో ఘనంగా ఆర్ టిఐ 21వ ఆవర్బవ దినోత్సవం

**కుందుర్పి, జనసముద్రం అక్టోబర్ 14 న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆర్టిఐ 21వ , ఆవిర్భావం దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు రెవిన్యూ అధికారులు ఆర్,టి, చట్టం గురించి ప్రసంగించినారు ఈ సభకు సభాధ్యక్షులుగా అధ్యక్షులు, గాజుల శ్రీనివాసులు వ్యవహరించారు. గౌరవాధ్యక్షులు, బెస్తరపల్లి బి. కే గోపాల్ , ఈసందర్భంగా మాట్లాడుతూ. ఈచట్టాన్ని దుర్వివినియెగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు చట్టం పట్ల చైతన్యవంతులై సమాజ హిత సమాచారం కోసం ఆర్టీ ఐ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని, ఏ పని చేయాలన్నా చెయ్యి తాడపక పోతే రెవిన్యూ అధికారులు పనిచేయడం లేదని విమర్శించారు. అధికారులకు ప్రజల పనిని జరగాలంటే చేయి తడపక పోతే కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారని తెలిపారు.

డిటి.అధికారి తిప్పేస్వామి మాట్లాడుతూ. సమాచారం కోరే వ్యక్తులు వ్యక్తిగతంగా కాకుండా,సంఘం కోసం సమాచారంను దరఖాస్తు చేయాలన్నారు. అలాచేసిన వారికి నెలరోజుల లోగా సమాచారం అధికారులు తెలియజేస్తారని చెప్పారు. అధికారులు అలా సమాచారం ఆవ్వనిచో తొలత ఆర్డిఓ ,అక్కఢ సమాచారం రానిచో రెండో ఆపిల్ కమిషనర్ ఆర్టీఐ చే దరఖాస్తును చేసుకోవాలని సూచించారు.

అత్యవసర ప్రాణాపాయ స్థితిలో అయితే ఆ సమాచారంను 48 గంటలలో అధికారులు సమాచారం అందిస్తారని తెలిపారు.



రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మలయనూర్ ఈరన్న. జనరల్ సెక్రెటరీ పి రామదాసు .కార్యదర్శి జాకీ అలియాస్ శివమూర్తి. బిక్యాషియర్ జి గోవిందరాజులు మరియు ఆర్టిఐ మహిళా కమిటీఅధ్యక్షురాలు కవిత ఉపాధ్యక్షురాలు బెస్తరపల్లి సుమలత. బోర్లు నాగరాజు. దాసరి కిష్టప్ప. మలయనూర్ నాగభూషణ. బండిమీద పల్లి ఈరన్న కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# గజలక్ష్మి దేవి అలంకారంలో ఒంటిమిట్ట వాసవి మాత



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14**
ఒంటిమిట్ట అమ్మవారి శాలలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి నవరాత్రులలో నాలుగవ రోజు బుధవారం వాసవి మాత “గజలక్ష్మి దేవి“ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. పట్టు వస్త్రాలు పూలతో శోభాయమానంగా అలంకరించిన అమ్మవారు భక్తులకు అవయ ప్రదానం చేశారు. భక్తులు అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.
రాత్రి 9 గంటలకు మంత్రపుష్పం దశ మంగళహారతులతో మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం జరిగింది

# ఎమ్మెల్యే ఆఫీసు కి ర్యాలీ గా తరలి వెళ్ళిన కార్యకర్తలు, అభిమానులు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 14;**
మాచర్ల పట్టణ ఆర్యవైశ్య టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ సతీమణి కంభంపాటి కల్యాణి కి మున్సిపల్ చైర్మన్ పదవి కేటాయించాలని అడిగేందుకు వెల్దుర్తి లోని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆఫీసు కి టీడీపీ కార్యకర్తలు, అభిమానులు బుధవారం ర్యాలీ గా తరలి వెళ్ళడం జరిగింది.

# వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 14;**
మాచర్ల పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నందు 9వ వార్డుకు చెందిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా వై.యస్.ఆర్ సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ సమావేశం నిర్వహించారు.

జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
విలేఖరులు కావలెను
http://www.janasamudram.com
జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..

జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
సంప్రదించండి..
9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram